


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 27 ఏప్రిల్ 2025 12 పేజీలు


# ఎండలు..బాబోయ్ ఎండలు...
# వడ దెబ్బతో..తస్మాత్ జాగ్రత్త..









- వడదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు
- పిల్లలు,వృద్ధులు ఎండకు జాగ్రత్త
- ఉదయం నుండి దంచి కొడుతున్న ఎండలు

2లో

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఎండాకాలంలో సూర్యుడి తాపం రోజు రోజుకూ పెరుగుతూ ఉంది. ఉష్ణోగ్రతలను నిర్లక్ష్యం చేస్తూ ఎక్కువగా ఎండలో తిరిగితే వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది.ఎండలో ఎలాంటి రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ తగులుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే ఒక వ్యవస్థ సహజంగానే మన శరీరంలో ఉంటుంది. ఈ వ్యవస్థ బలహీనపడినప్పుడు ఉష్ణోగ్రత అదుపు తప్పి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుంది.

## రైతుల సంక్షేమం కోసమే 'భూభారతి'

- చట్టంతో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం
- విచారణ, సర్వే జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



## అత్యాచార యత్నం...ఆపై హత్య....

సూర్య గంభీరావుపేట



- రేఖ ది హత్యే..
- వీడిన గజ సింగవరం మరణాల మిస్టరీ..
- ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్

2లో

భూ' భారతితో
## సాదాబైనామాలకు పరిష్కారం

సూర్య మల్లాపూర్



- జూన్ 2 నుంచి పూర్తి స్థాయిలో అమలు
- కలెక్టర్ సత్య ప్రసాద్

2లో




## ఎండలు బాబోయ్ ఎండలు ...

# వడదెబ్బతో.... తస్మాత్ జాగ్రత్త...

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

వీలైనంత వరకు ఎండలో బయటికి వెళ్లకపోవడం, చల్లని నీళ్లను తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవటం వంటి సాధారణ జాగ్రత్తలతో వడదెబ్బ నుండి రక్షించుకోవచ్చు. అదే పనిగా ఎండలో తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని లేదు,మన శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు ఇంట్లో కూర్చున్నావ డదెబ్బ తగులుతుంది. దీనివల్ల శరీరం ఉష్ణోగ్రత విపరీతం పెరిగి, ఊపిరి పీల్చుకోవడం కష్టంగా ఉంటుంది.కొన్నిసార్లు ప్రాణం పోయే ప్రమాదం కూడా ఉంటుంది.

### - ఉష్ణోగ్రత ఎక్కువైతే....

సాధారణంగా మానవ శరీర ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్ హీట్ ఉంటుంది.అంతకంటే ఉష్ణోగ్రత కొంచెం పెరిగితే జ్వరం వచ్చినట్లు చెబుతారు. ఉష్ణో గ్రతలు 104, 106 డిగ్రీల ఫారెన్ హీట్ పెరిగితే సన్ స్ట్రోక్ (వడదెబ్బ) తగిలినట్లు లెక్క. వేసవిలో ప్రధానంగా దీని బారిన పడేవాళ్లు చాలామంది ఉంటారు.

### - ఎందుకు వస్తుంది...?

ఎక్కు వగా ఎండలో తిరగడం వల్ల హృదయ స్పందనలో కలిగే మార్పుల కారణంగా మెదడు లోని భాగం సమతుల్యతను కోల్పోతుంది. ఫలితంగా అదుపు చేసే శక్తి లేకపోవటంతో సన్ స్ట్రోక్ తగిలి ఆకస్మిక మరణాలు సంభవిస్తాయి. దాదాపు 30 నుండి40 శాతం మేర వడదెబ్బ మరణాలు చోటుచేసుకుంటాయి. లక్షణాలు శరీరం నుంచి చెమట రావడం నిలిచిపోతుంది. నాడివేగంగా కొట్టుకుంటుంది. శరీరం,మెదడ స్వాధీనంలో ఉండవు. సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఒక్కోసారి కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదం కూడాఉంటుంది. మిగతా అన్ని జబ్బులను నయంచేసుకోడానికి కొంత వ్యవధి ఉంటుంది. కానీవడదెబ్బ విషయంలో ప్రాణాపాయం జరగడమన్నది ఒక్కోసారి కొన్ని క్షణాలు, కొన్ని నిమిషాలలో జరిగిపోవచ్చు. చర్మం పొడిబారిపోవడం అన్నది కేవలం చర్మ సంబంధ సమస్య కాదు. శరీరంలో నీటిపరిమాణం పడిపోయిందని చెప్పే ఒక సూచన.వడదెబ్బ నుంచి కాస్త కోలుకున్నామని అనిపించిన వెంటనే మళ్లీ ఎండలోకి వెళ్లొద్దు. సాధారణంగా ఐదేళ్ల లోపు, 60 సంవత్సరాలు పైబడిన వారు త్వరగా ఎండదెబ్బకుగురవుతారు. ఒక్కో సారి ఇది ఆకస్మిక మరణాలకు దారితీస్తుంది. అదే విధంగా గర్భిణీలు,బాలింతలు శరీరంలోని తేమ శాతాన్ని కాపాడుకుంటూ ఉండాలి.క్రీడాకారులు, స్థూలకాయులు, దీర్ఘకాలిక మైన వ్యాధులతో బాధపడుతున్నవారు, ఆరు బయట వ్యాయామం. పోలీసు వంటి వృత్తుల్లో ఉన్న వాళ్లు శరీరం డీ హైడ్రేట్ కాకుండా చూసుకోవాలి. మద్యం తీసుకునేవాళ్లు ,మాదకద్రవ్యాలకు అలవాటు పడవాళు చాలా కేర్ గా ఉండాలి.కొన్నిమందులు వాడే వారు. పొడి చర్మం, వేడిచర్మం ఉన్న వాళ్లు, స్వేద రంధ్రాలు తక్కు వగా ఉండే వాళ్లకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. వీరంతా ఎండకు బయటకు వెళ్లకపోవడమే మంచిది.

### దారి తీసే లక్షణాలు....

వడదెబ్బ ప్రభావం ముందుగా శరీరంపై పడుతుంది. అధికంగా ఎండలో తిరగటంతో శరీరం మీది రక్త కణాలు కుంచించుకుపోతాయి. అనంతరం ఈ ప్రభావం కిడ్నీలు, లివర్ దెబ్బతి నడానికి దారితీస్తుంది. శరీరంలోని నీటి సమతుల్యతను కాపాడుకోవడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం వంటి చిన్నపాటి జాగ్రత్తలతో వడదెబ్బను అధిగమించవచ్చు. వడదెబ్బ తగిలిన రోజంతా విశ్రాంతి తీసుకుంటేనే శరీర వ్యవస్థ మళ్లీ సాధారణ స్థితికి వస్తుంది. ఈ లక్షణాలు కనబడితే వెంటనే వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తరలించాలి. శరీరాన్ని చల్లటి నీళ్లతో లేదా ఐస్ తో తుడవాలి.వెంటనే డాక్టర్ దగ్గరకుతీసుకెళ్లాలి. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్ పెట్టుకో వాలి. తరచూ నీళ్లు తాగుతుండాలి.కళ్లకు కూలింగ్ గ్లాసెస్ పెట్టుకోవాలి. అలాగే బయటకి వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్ ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి.

### - ముందు జాగ్రత్తలు...

- సన్ స్ట్రోక్ నుంచి రక్షణ పొందేందుకు చిన్నపాటి జాగ్రత్తలు పాటించాలి.
- ఎండలో బయటికి వెళ్లేవారు టోపీలు, స్కార్ఫ్ లు వాడితే మంచిది.
- ప్రధానంగా మధ్యాహ్నం 12 గంటల నుండి ఐదు గంటల వరకు ఎండలో తిరగకపోవటం ఉత్తమం. - ప్రతి అర్ధగంటకు మూడు వందల మిల్లీలీ టర్ల చొప్పున రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండానీరు తాగాలి. - ఓ.ఆర్.ఎస్. నీళ్ళు, కొబ్బరికాయ,గ్లూ కోజ్ నీరు తీసుకోవటం మంచిది.
- విద్యార్థు లు పరీక్షల సమయం కావటంతోఎండ నుండి దూరంగా ఉండేందుకు ప్రయత్నం చేయాలి.
- సాయంత్రం సమయ ఆడుకోవటం మంచిది.
- నూనె పదార్థాల వాడకం తగ్గించాలి.
- ఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి, పళ్లరసాలు తాగుతుండాలి. - శరీరం లవణాలను కోల్పో కుండా ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఉప్పు వేసిన ద్రవాలు ఇవ్వాలి. చెమటను గ్రహించే, చల్లగా ఉండే వదులైన కాటన్ దుస్తులు ధరించాలి - వేసవిలో శీతల పానీయాలు అంత మంచిదికాదు. వాటికి బదులు కొబ్బరి బోండాం, మజ్జిగ వంటివి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరంలోని లవణాలు కోల్పోకుండా జాగ్రత్త పడొచ్చు.

### ఫస్ట్ ఎయిడ్...

వడదెబ్బ తగిలిన నీడలో ఉంచాలి.బట్టలు వదులు చేసి (25-%-%30 డిగ్రీల)నీళ్లతో తడపాలి, ఈ విధంగా చేయటంతో రక్తనాళాలు కుంచించుకుపోకుండా ఆపే అవకాశం ఉంటుంది. గజ్జల్లో, చంకల్లో, మెడ వద్ద ఐస్ ప్యాక్ లు పెట్టాలి. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

## అత్యాచార యత్నం..ఆపై హత్య

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం గజ సింగవరంలో చెరుకూరి రేఖది అనుమానాస్పద మరణం కాదని హత్యేనని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అత్యాచార యత్నంలో శ్రీకాంత్ రేఖను హత్య చేశాడని సీఐ వెల్లడించారు. గజ సింగవరం ఘటనపై సీఐ శ్రీనివాసు గౌడ్ ను వివరణ కోరగా అనుమానాస్పదంగా మృతి చెందిన రేఖ ది హత్యని అని తెలిపారు. రేఖను హత్య చేసిన అనంతరం శ్రీకాంత్ భయంతో అతను కూడా ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని తెలిపారు. ఘటనపై మృతురాలు భర్త మహేష్ తన భార్యను శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేశాడని ఫిర్యాదు చేశాడని సీఐ వెల్లడించారు.

## వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు

**- బిజెపి సీనియర్ నాయకులు కోమాల ఆంజనేయులు**

**సూర్య కరీంనగర్ టౌన్**



పేద ,మధ్యతరగతి ముస్లింల కోసమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్టం2005 సవరణలు చేపట్టిందని బిజెపి సీనియర్ నాయకులు కోమాల ఆంజనేయులు తెలిపారు శనివారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం 2005 జన జాగరణ అభియాన్ కార్యశాల నిర్వహించారు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంజనేయులు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కొరకు మైనారిటీలను వాడుకుందని, మోడీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అట్టడుగున ఉన్న పేద, మధ్యతరగతి ముస్లింప్రజలకు అందించాలనివక్ఫ్ చట్టంలోని లోపాలను సవరించిందే తప్ప ముస్లింలకు వ్యతిరేకం కాదని, కానీ కొంతమంది ముస్లిం నాయకులు వక్ఫ్ సవరణ చట్టం వల్ల ముస్లింలకు అన్యాయం జరుగుతుంది అని పేద ,మధ్య తరగతి ముస్లింలను తప్పు దోవ పట్టిస్తున్నారని దేశవ్యాప్తంగా ముస్లింలకు, ప్రజలకు చట్టం పై ఉన్న అపోహలు తొలగించడానికి జన జాగరణ మంచ్ నిర్వహిస్తున్నదని తెలిపారు, కార్యక్రమము అనంతరము కాశ్మీర్లోని పహల్గం లో ముష్కరుల తుపాకి గుళ్ళకు బలైన వారికిరెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జీలు, భూత్ అధ్యక్షులు, ముస్లిం మహిళలు, ఉప్పరపల్లి శ్రీనివాస్, మామిడి రమేష్, గోదరి నరేష్ ఈ, తిరుమల్ రెడ్డి, కొంగల రాజిరెడ్డి, బొంగోని పరశురాం, శీతల రమేష్ చంద్ర,అబ్బిడి మాధవరెడ్డి, పబ్బల్ల ఆంజనేయులు, పీ చరవిష్ణువర్ధన్ రావు, మజీద్ ,రుక్సానా, అక్తర్, ముంతాజ్, యూ సుబ్ బీ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే 'భూభారతి'

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతుల భూ సమస్యలు పరిష్కరించి.. వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చి ందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ రైతువేదిక, కొత్తపల్లిలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ధరణి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించలేదని.. భూభారతి చట్టంలో మాత్రం పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ధరణి చట్టంలో మాదిరి కాకుండా నూతన చట్టంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నట్లు వివరించారు. ధరణి లో ఉన్న 33 మాడ్యూల్స్ కారణంగా రైతులు తమ భూ సమస్య దేని పరిధిలోకి వస్తుందో తెలియక కోర్టులు, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. నూతన చట్టంలో మాత్రం రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని అన్నారు. భూమి సవరణల కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించినట్లు వివరించారు. రైతులు తమ భూ సమస్యలకు తహసీల్దార్ వద్ద న్యాయం జరగలేదనుకుంటే.. ఆర్డీవో వద్దకు.. అక్కడ సంతృప్తి చెందకుంటే.. కలెక్టర్.. భూమి ట్రిబ్యు నల్ వద్దకు వెళ్లి అప్పీలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నూతన చట్టంలో అబాదీ, వ్యవసాయేతర భూములు, నివాస స్థలాలకు హక్కులు కల్పించనున్నట్లు వివరిం చారు. ఆధార్ మాదిరి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తక ండా ప్రతి భూకమతానికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఏటా భూ మార్పుల రిజిస్టర్, చెరువులు కుంటలు తదితర నీటి వనరుల రిజిస్టర్, ప్రభుత్వ భూముల రిజిస్టర్, పహానీ వంటి రికార్డులను మెయింటైన్ చేస్తారని తెలిపారు. గతంలో భూమి దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. భూభారతి ప్రవేశపెట్టే ముందు తహసీల్దార్, ఆర్డీవోలకు డెలిగేసిన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం ద్వారా గతంలో కలెక్టర్ లాగిన్ లో 11వేల దరఖాస్తులు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య రెండు వేలకు తగ్గిందన్నారు. రైతులెవరూ ఆందోళన చెంద వద్దని.. అందరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, తహసీల్దార్లు రాజు, రాజేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ' భారతితో సాదాబైనామాలకు పరిష్కారం

**సూర్య మల్లాపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంతో దీర్ఘకాలికంగా వున్న సాదాబైనామా దరఖాస్తు దారుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మండల కేంద్రం లోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ..భూ భారతి చట్టంలో హక్కులు, రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందుగా భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు, ప్రతీ రైతుకు భూధార్ కార్డు అందజేయడం జరుగుతుందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, తహసీల్దార్ నిర్ణయం పై డివిజ న్ అధికారికి, డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రైబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకొవచ్చని అన్నారు. గ్రామ స్థాయిలోనే భూ స్థలం, కాస్తుకు వున్న రైతు వివరాలు, రిజిస్టర్ యజమాని వివరాలు పకడ్బందీగా పరిశీలించే ందుకు ప్రభుత్వం త్వరలోనే విఆర్వో, విఆర్ఏ లను నియమించనున్నట్లు తెలిపారు. సంబంధిత సమస్యల పై దరఖాస్తు చేసుకుని రైతులు భూ భారతి ని సద్వినియోగం చేసుకోవాలని పలు అంశాలను




వివరించారు. జూన్ 2 నుంచి పూర్తి స్థాయిలో భూ భారతి అమలు కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పలు సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా నివృత్తి చేశారు.చట్టంలో పొందుపర్చిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తిస్థాయిలో అమలు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటమన్నాని అన్నారు. మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తూ రైతు సమస్యల పరిష్కారమె దిశగా భూ భారతి ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివొ శ్రీనివాస్, తహసీల్దార్ వీర్ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎవో లావణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత, జిల్ల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, నాయకులు బాపురెడ్డి, మరిపెల్లి మల్లయ్య, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ గౌడ్, సదానందచారి, రవీందర్, రవి, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి హరీష్ రావును గెంటేయడం ఖాయం

### - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

బిఆర్ఎస్ పార్టీ నుండి హరీష్ రావును బయట గెంటి వేయడం ఖాయమని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి జోస్యం చెప్పారు. శనివారం సిరిసిల్ల నియోజకవర్గ కార్యాలయంలో కేకే మహేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమకారులను బయటకు పంపినట్లు హరీష్ రావును కూడా బిఆర్ఎస్ నుంచి బయటకు పంపిస్తారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ కొడుకు కేటీఆర్,అల్లుడు హరీష్ రావు పదవుల కోసం కొట్లాడుకున్నారని ఇప్పుడు పార్టీ కోసం కొట్లాటలు మొదలయ్యాయని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ మొత్తం తెలంగాణ




ద్రోహులతో నిండిపోయిందని నాటి ఉద్యమకారులు ఎవరూ బిఆర్ఎస్ లో లేరని ఆయన పేర్కొన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజతోత్సవ వేడుక టిఆర్ఎస్ పార్టీకా లేక బీఆర్ఎస్ పార్టీకా స్పష్టం చేయాలన్నారు. ఆ పార్టీ నాయకుడు కేసీఆర్ బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడా? రాష్ట్ర అధ్యక్షుడా ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలలో చేయలేని ఎన్నో అభివృద్ధి పనులను తాము 16 నెలల కాలంలో పూర్తి చేశామని,ఇచ్చిన హామీలు అన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పదండి ప్రకాష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, పార్టీ నాయకులు ఎల్లే లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిపై దస్తావేజు లేఖరుల నిరసన

**సూర్య,వేములవాడ**



వేములవాడ దస్తావేజు లేఖరులు పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా రోజున ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.దస్తావేజు లేఖరుల అధ్యక్షులు చేట్టిపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులను అత్యంత దారుణంగా చంపడం దుర్మార్గమైన చర్య అని, భారతదేశంలో టెర్రరిజానికి తావు లేదని అన్నారు. ఇలాంటి ముష్కరులకు కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా బుద్ధి చెప్పాలని, మన దేశంలో ఇటువంటి సంఘటనలు మరో మారు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ని అణచివేయాలని, భారతీయుల రక్షణకు ప్రతి ఒక్కరం ఐకమత్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, రాజయ్య, కల్లపెల్లి శేఖర్, లింగాల సుదర్శన్, పంపరి నాగరాజు, ఎర్రం సంతోష్ , క్రాంతి,భరత్, జలంధర్, సృజన్, వినయ్, మహేష్, గసికంటి సంతోష్ ,తదితరులు దస్తావేజులేఖరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో సీఎం ఎమ్మెల్యే చిత్ర పటాలు

**సూర్య, బోయినపల్లి.**



మండలంలోని తడగొండ గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలు గ్రామ కార్యదర్శి కి అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగరి కేశవరెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధి మహమ్మద్ హుస్సేన్, మండల శ్రీనివాస్, నరేశ్, రఫీ, భుమేష్, వివేక్ , యూత్ కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ కొవ్వొత్తులతో నివాళులు

**సూర్య, వీణవంక**



జమ్మూ - కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో గ్రామ ప్రజలు రామాలయం గుడి నుంచి బస్ స్టాండ్ వరకు కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామ ప్రజలు పాలొన్నారు.

## నిరుపేద వ్యక్తికి చికిత్స కు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి గ్రామానికి చెందిన మ్యాన రమేష్ గత వారం రోజులుగా అనారోగ్యంతో కరీంనగర్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వారిది పేద కుటుంబం అయినందున హాస్పిటల్ ఖర్చుల నిమిత్తము (62) మంది దాతలు 48,116 రూపాయలు వారి కుటుంబానికి హాస్పిటల్లో అందజే శారు. ఆర్థిక సహాయం అందజేసిన వారికి రమేష్ కుటుంబ సభ్యులు కృత జ్ఞతలు తెలిపారు .అతను మామూలు మనిషి కావడానికి చాలా రోజుల సమయం పట్టేటట్టు ఉంది. దాతలు ముందుకు వచ్చి సహాయం అందించగ లరని పద్మశాలి సమాజ సేవా సంఘం వారు కోరారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి సమాజ సేవ సంఘము అధ్యక్షులు బిల్ల మల్లేశం, ఉపాధ్యక్షులు భీమానాథుని రమేష్. క్యాషియర్ వాసాలా శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిరిపురం ఉపేందర్, కార్యవర్గ సభ్యులు బిల్ల రమేష్,సభ్యులు తడుక రామానుజం లు పాల్గొన్నారు.

## పిఏ శ్రీనివాస్ కు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరమార్శ

**సూర్య, ఇల్లంతకుంట**



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు పిఏగా పని చేసిన పెద్దూరి శ్రీని వాస్ తల్లీ అనారోగ్యం తో మరణిం చగా వారి స్వగ్రామం కందికట్కూర్ గ్రామంలోని నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఆయన వెంట మాజీ.జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణు రావు, మాజీ సర్పంచ్ తూటి పర్శారం, బిఆర్ఏస్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాగళ్ళ శ్రీనివాస్, బిఆర్ఏస్ నాయకులు పొన్నం శేఖర్, దొమ్మటి మహేష్, చెక్కిళ్ళ ఎల్లయ్య,దొమ్మటి శ్రీనివాస్ , సావనపెల్లి పర్శారం, న్యాత చంద్రయ్య జనగం జీవన్, నర్సయ్య, కోమురయ్య, తదితరులు పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సత్కారం

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం జడ్జిని శాలువాతో సన్మానించి, రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సభ్యులు నాగుల సంపత్ కుమార్, పంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్, జక్కుల పద్మ, బూర సరిత ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు కేకే పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలో ఇటీవల మరణించిన ముగ్గురి కుటుంబాలకు సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు.గంభీరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు హమీద్ సోదరుడు జావీద్ ఇటీవలే మృతి చెందగా, మండలకేంద్రానికి చెందిన రొడ్డ రేణుక అనారోగ్యంతో మృతి చెందగా, దమ్మన్నపేట గ్రామానికి చెందిన జనగామ పుష్పల మరణించగా వీరి కుటుంబాలను పరామర్శించి అధర్య పడద్దని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు క్కోరి శెట్టి తిరుపతి , బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరు అంజి రెడ్డి ఫ్యాక్స్ డైరెక్టర్ మల్యాల రాజ్ వీరు నాయకులు శంకర్ రాజుగౌడ్ గంగి స్వామి అక్కపల్లి బాలయ్య లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి బాధాకరం

### - బిఆర్ఎస్ పార్టీ నేత చెల్మెడ నరసింహారావు

### -మృతులకు కొవ్వొత్తుల నివాళి

**సూర్య, వేములవాడ**




జమ్ముకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ శనివారం వేములవాడలోని అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులపై దాడులు జరపడం చాలా బాధాకరమన్నారు. కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు,మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలు అసంతృప్తి

**సూర్య ఎలిగేడు**



మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో మోసపోయామని ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, బైరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్ రావు అన్నారు. ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో విఫలమై 15నెలలకే ప్రజల్లో అసంతృప్తిని నింపిందన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ప్రజల బాగోగులు తెలిసిన అసలైన నాయకుడని ప్రజలు గుర్తించారని చెప్పారు. ప్రాంతీయ పార్టీని స్థాపించి 25 ఏళ్ల పాటు ప్రజల హృదయాల్లో నిలిచిన పార్టీగా బీఆర్ఎస్ నిలిచిపోయిందని తెలిపారు. 27న వరంగల్ లో జరుగుతున్న పార్టీ రజతోత్సవ వేడుకల్లో స్వచ్ఛందంగా పాల్గొనేందుకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు,పేద వర్గాల ప్రజలు సమాయత్త మవుతున్నారని పేర్కొన్నారు. సభను విజయవంతం చేసేందుకు స్వచ్ఛందంగా మండలం నుంచి 2500 మంది తరలి వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాపయ్య, సుమన్, వినోద్, తిరుపతిరెడ్డి రాజేశం, శ్రావణ్, సంపత్, నారాయణ తదితరులు ఉన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# జగిత్యాల
ఆదివారం 27 ఏప్రిల్ 2025




## ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కెసిఆర్ వైఖరి ప్రకటించాలి

### - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు గురించి కేసీఆర్ స్పష్టమైన వైఖరి తెలియజేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని టఫ్ కార్యాలయం లో శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జవ్వాజి శంకర్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం కోసం సబంద వర్గాలు ఉద్యమంలో తమ విలువైన సమయాన్ని, కుటుంబాలను వదిలిపెట్టి కొట్లాడే సందర్భంలో అనేక కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్నామని



తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని శంకర్ వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల అంశం పొందుపరచాలని కోరామని, కానీ టిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు తమ వైఖరి తెలుపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే సభలో తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని గమనించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కేసీఆర్ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు తన్వీర్ సత్యం రావు, వైస్ చైర్మన్ రాగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భరతపు లింగారెడ్డి, అధికార ప్రతినిధి నచపల్లి రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ కొండ్ర ప్రేమ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరుముల్ల ఉమేందర్, పరకాల వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుశిక్ష

### - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళను ,కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజర య్యారు. విచారణల్లో పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన నల్లరాజిరెడ్డి, గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ఈర్ల రాయమల్లు, ,జగిత్యాల పట్టణం లో వాణి నగర్ కు పల్లికొండ లక్ష్మి, గొల్లపల్లి



మండలం మల్లన్నపేట్ గ్రామానికి చెందిన గుండేటి రాజేశ్వరి ల ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు. తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు, ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆ వృద్ధుల తరఫున సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల,కోడళ్ల,కూతుర్ల వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలు పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించ ని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకులను, కోడళ్లను ,కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, నక్క ఇంద్రయ్య, చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య, తదితరులున్నారు.

## విశ్వశాంతి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

**సూర్య రాయికల్**



రాయికల్ పట్టణ ంలోని విశ్వశాంతి పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న కొడిమ్యాల రిచిత అనే విద్యార్థి ని కి ఇదే పాఠశాల లో 2002- 03 పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఆర్థిక చేయూతను అందజేశారు. విద్యార్థినీ విద్యా భ్యాసం పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామ న్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఈ విద్యార్థికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేస్తు మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అలాగే ఆ విద్యార్థి కుటుంబానికి ధైర్యం గా ఉండాలని భరోసా ఇచ్చారు. ఏదైనా సమ స్య ఉంటే తమ దృష్టికి తీసు కురావాలని వారు సూచించారు. తన తోటి పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయం చేయ డంతో రిచిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాయికల్ పట్టణ ఎస్సై సుధీర్ రావు, మున్సిపల్ కమిషనర్ మనోహార్ చేతుల మీదుగా ఈ నగదు ని అంద జేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో రాణించా లని ఆకాంక్షిస్తూ వచ్చిన అతిథులను శాలువ తో సన్మానించారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేశ్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్,షారు,రజిత,సంజన, ఇందుజా, మమత, ప్రత్యూష, అపర్ణ, మనీషా, ప్రవంతి, మమత,రాజ్యలక్ష్మి,సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి



**సూర్య మెట్పల్లి**

కాశ్మీర్ పహల్ గావ్ లో భారతీయ పౌరులపై ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతులకు కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు. శనివారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు గనివాసములో కాంగ్రెస్ నాయకులు మృతుల చిత్రపటం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. జమ్మూ కాశ్మీర్ ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మతోన్మాదులు పర్యాటకులను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంపై సంక్షోభావం ప్రకటిస్తున్నాయని. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించి ఇలాంటి దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, కాంగ్రెస్ పార్టీ ఫిషర్మేన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్త నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ అందె మారుతి బాపూజీ,ఇబ్రహీపట్నం యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ నల్లూరి సాగర్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జాఫర్, బైండ్ల శ్రీకాంత్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్ గౌడ్,తోగిటి నాగరాజ్, మొగలి రాజేందర్,కోరే రాజ్ కుమార్, చౌదరి తదిరితలు పాల్గొన్నారు

## ఎంపీసీ గ్రూపు లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన తుంగూర్ విద్యార్థిని

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన బాలిక ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. తుంగూరు గ్రామానికి చెందిన కొల్లూరి ప్రభాకర్ జయ దంపతుల చిన్న కూతురు కొల్లూరి ప్రణతి కరీంనగర్ లోనీ ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్లో చదువుతుంది. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలల్లో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు 994 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ప్రణతి తల్లిదండ్రులు తెలియజేశారు. ప్రణతి ఉత్తమ ఫలితాలు సాధించడంతో గ్రామస్తులు అభినందించారు. ప్రణతి మాట్లా డుతూ ఇంజనీరింగ్ లో ఉన్నత చదువులు చదివి మంచి ఇంజనీర్ గా ఎదిగి ఉన్నత స్థాయిలో నిలబడాలన్నది తన లక్ష్యమని మంచి ఉద్యోగం సాధించి ఇంత గొప్పగా చదివించడానికి కష్టపడుతున్న తన తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటానని తాను ఒక ఆడపిల్లలా కాకుండా ఏది కావాలంటే అది కోరుకున్న చదువు చదవడానికి అనునిత్యం ప్రోత్సహిస్తూ తనకు అండదండగా నిలబడుతున్న తల్లిదండ్రులకు ఎటువంటి కష్టం రాకుండా మంచిగా చూసుకుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు రావడానికి నా యొక్క తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమైందని ప్రణతి తెలిపింది.

## కంకర మిక్సర్ మిషన్ చక్రాల కింద నలిగి వలస కూలీ దుర్మరణం

### - ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన తల

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ లో రోడ్డు పనులు జరుగుతున్న క్రమంలో కంకర మిక్సర్ మిషన్ కింద పడి వలస కూలీ దుర్మరణం చెందాడు. శనివారం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం కోసం కంకర మిక్సర్ మిషన్ కంకర లోడుతో వచ్చి ఖాళీ చేసి వెళ్తున్న క్రమంలో అక్కడే పని చేస్తున్న వలస కూలీ జలగం ఎల్లయ్య కింద పడిపోగా అతని తలపై నుండి మిక్సర్ మిషన్ వెళ్లింది. ఈ ప్రమాదంలో ఎల్లయ్య తల నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని స్వగ్రామం జనగామ జిల్లా దరిదపల్లి కాగా కొంతకాలంగా కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. కాగా కాంక్రీట్ మిక్సర్ మిషన్ డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

## మండల కేంద్రంలో బంద్ విజయవంతం

**సూర్య - కథలాపూర్**



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో మొన్న జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా గ్రామ బిజెపి ఆధ్వర్యంలో శనివారం బంద్ విజయవంతం అయ్యింది. దుకాణదారులు, వాణిజ్య వ్యాపార వేత్తలు, తదితర వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించి ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ బిజెపి నాయకులు గడ్డం జీవన్ రెడ్డి, కథ లాపూరం మహేష్, చిలుక అశోక్, వంగారి శాంతరాం,రాజారాం, చేట్ పల్లి ప్రమోద్, ప్రసాద్, శ్రీకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి కి కోమిరెడ్డి పరామర్శ

**సూర్య మెట్పల్లి**



మన తెలంగాణ రూరల్ విలేకరి మాసుల ప్రవీణ్ తండ్రి రెండు రోజుల క్రితం మరణించగా శనివారం ప్రవీణ్ తో పాటు వారి కుటుంబ సభ్యులను బండలింగాపూర్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమిరెడ్డి కరంచంద్ , విజయ్ ఆజాద్ లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి చిత్రపటానికి నివాళులు అర్పించారు. మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సురభి అశోక్ బండ లింగాపూర్ మాజీ సర్పంచ్ జంగ స్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 27 ఏప్రిల్ 2025 5


# శ్రమ పట్టుదల క్రమశిక్షణ విజయానికి నాంది.

**- అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు. - వేదవ్యాస పాఠశాలలో 15 వ వార్షికోత్సవ వేడుకలు.**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

శ్రమ పట్టుదల క్రమశిక్షణ అంకితభావం విజయానికి నాంది వంటివని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస హై స్కూల్ 15వ వార్షికోత్సవం వేద వ్యాసంబరం కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రమ, పట్టుదల మరియు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఖచ్చిత ంగా వారు విజయం సాధిస్తారని, మన శ్రీరాంపూర్ మండలం నుండి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఈ మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే 15 ఏళు ్లగా విద్యార్థుల తల్లిదండ్రులు వేదవ్యాస హై స్కూల్ యాజమాన్యానికి సహకరిస్తున్నందుకు వారిని అభినందించారు. ఎవరైతే నిజాయితీగా



శ్రమిస్తారో వారికి తోడ్పాటు అందిస్తే వారు ఖచ్చితంగా చరిత్ర సృష్టిస్తారన్నారు. గత 15 ఏళ్ల క్రితం ఐదుగురు విద్యార్థులతో మొదలుకొని నేడు సుమారు 500 మంది విద్యార్థులు కలిగి ఉన్నా రంటే విద్యాభ్యాసం ఎలా ఉంటుందో అర్థమవుతుందన్నారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా వేదవ్యాస యాజమాన్యం మరియు సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తుందని దానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులను శాలువాతో సత్కరించి జ్ఞాపకం అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి , మాజీ సర్పంచ్లు ఆడెపు శ్రీదేవి రాజు, మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ పోచాల సదానందం గౌడ్, డైరెక్టర్ దివాకర్, ప్రిన్సిపల్ సదయ్య, ఉపాధ్యాయులు దేవామణి, శ్రీకాంత్, అర్చన ,స్వాతి, శ్రీలేఖ, పి కావ్య, జోష్న దేవి, టీ కావ్య, శ్రావణి, లావణ్య, శ్వేత, అశోక్, క్రాంతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలను గుర్తించి అడవి సోమనపల్లి బ్రిడ్జి రిపేర్లు పూర్తి చేయించాలి

**- పీ.వీ బ్రిడ్జికి రిపేరు చేయించలేని దుస్థితి మంథని ఎమ్మెల్యేది**

**- తండ్రి కొడుకుల హయంలో ఒక్క బ్రిడ్జి నిర్మించక అవసరం లేని చోట రూ.300కోట్లతో బ్రిడ్జి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య మంథని**

40ఏండ్లు నియోజకవర్గాన్ని పరిపాలన చేసిన తండ్రి కొడుకుల హాయాంలో ఒక్క బ్రిడ్జి నిర్మాణం చేయలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం అడవిసోమన్‌పల్లి సమీపంలోని మానేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఆనాడు స్వర్గీయ పీవీ నర్సింహరావు మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అడవిసోమన్‌పల్లి మానేరుపై వంతెన నిర్మించారని అన్నారు. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన తండ్రి కొడుకులు ఒక్క వంతెనను తీసుకురాలేదన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా రెండు బ్రిడ్జిలు మంజూరు చేయించామని, ఒక్కటి ఖమ్మంపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాగా మరొకటి ఓడేడ్ వద్ద నిర్మాణంలో ఉందన్నారు. తాను అనేక మార్లు తండ్రి కొడుకుల పాలనలో ఒక్క బ్రిడ్జి కట్టలేదంటే పేరుకోసం తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ కోసం రూ.300కోట్లతో అవసరం లేనిచోట బ్రిడ్జిని తీసుకువచ్చారని అన్నారు. ఆ రూ.30 0కోట్ల నిధులతో మంథని మండలం ఆరెంద మానేరు లేకపోతే అడవిసోమన్‌పల్లి వద్ద మరో బ్రిడ్జి నిర్మిస్తే అద్భుతంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే మంథని



ఎమ్మెల్యే మంత్రిగా అయి 16నెలలు గడుస్తున్న సోమన్‌పల్లి బ్రిడ్జి దయనీయ స్థితిలో ఉండటం విడ్డూరమని, కనీసం మరమ్మత్తులు చేయించలేని దుస్థితిలో మంత్రి ఉన్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ప్ర జల అవసరాలు తీర్చకుండా ఇంత పెద్ద పదవిలో ఉండి ఏ ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాన్ని సింగపూర్, జర్మనీ తరహాలో అభివృద్ధి చేస్తామని, ఏఐ ద్వారా అనేక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి, మంత్రి ప్రగల్భాలు చెబుతున్నారని, మార్పు, అభివృద్ధి ఏమో కానీ ఈ బ్రిడ్జి మాత్రం రిపేరుకు నోచుకోవడం లేదన్నారు. గత 25రోజుల క్రితం మరమ్మత్తు పనులు ప్రారంభించి మధ్యలోనే అపివేయడంతో వాహనదారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ఎమ్మెల్యే, ఆయన సోదరులు ఈ బ్రిడ్జిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారని, కనీసం ప్రజల ఇబ్బందులను కూడా పట్టించుకోరా అని ఆయన అన్నారు. మంత్రి పదవి వస్తే ఎంతో అబివృద్ధి జరుగుతుందని, అనేక ప్రయోజనాలు ఉంటాయనుకుంటే చీకట్లోకే నెట్టివేస్తున్నారని ఆయన అన్నారు. సోమన్‌పల్లి బ్రిడ్జికి రిపేరు చేయకపోగా ఓడేడు బ్రిడ్జి వద్దకు వెళ్లి పనుల్లో నాణ్యతపై విచారణ చేయిస్తామని, బాధ్యులతపై చర్యలు తీసుకుంటామని మాట్లాడిన మంత్రి 16 నెలలు గడుస్తున్న తట్టెడు మట్టి తీయలేదని ఆయన విమర్శించారు. ఇక్కడ మరమ్మత్తులు పూర్తి చేయకపోగా ఓడేడు బ్రిడ్జి పనులు మొదలు పెట్టకుండా అవసరం లేనిచోట రూ.300కోట్ల నిధులు వృధా చేస్తునా ్నరని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో మానేరు, గోదావరి, ఆలయాలు, అడవులు, భూములు ఉన్న ఈ నియోజకవర్గ అభివృద్ధిపై ఇప్పటి వరకు ప్రణాళిక చెప్పలేదని, ఐదేండ్లలో అభివృద్ధి గురించి చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఎక్కడ ఏం అవసరం ఉంటుందనే విషయంపై మంత్రికి అవగాహణ లేదని అర్థం అవుతోందని, కేవలం ప్రజలను గొర్రెల్లా ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, నోట్ల కట్టలతో ఓట్లు వేయించుకోవచ్చనే ఆలోచనతో ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి మరమ్మత్తు పనులను పూర్తిచేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- సీ.ఎన్.సీ క్రికెట్ సమ్మర్ కప్ -ఆర్జీ-3 స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ రెడ్డి**

**సూర్య సెంటినరీ కాలనీ**

క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ఆర్జీ-3 స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కేవీ నరసింహ రెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీ రాణీ రుద్రమదేవి స్టేడియంలో శనివారం సీ.ఎన్.సీ సమ్మర్ క్రికెట్ కప్ అండర్-14 %ౖ% 16 పోటీలను ఆయన ప్రారంభించారు. వేసవి కాలంలో విద్యార్థులకు సెలవులు ఉన్న దృష్ట్యా క్రీడలపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు గ్రౌండ్ కు వెళ్లాలని,తనకు తోచిన రీతిలో వ్యాయామం చేయాలని కోరారు. క్రీడలపై ఎంత దృష్టి సారిస్తారో విద్య పై కూడా అంతకన్నా రెట్టింపు దృష్టి సారించాలని సూచించారు. స్థానిక టీం కెప్టెన్ పల్లె.సాక్షిత్ రావు ఆధ్వర్యంలో పోటీలు




జరగగా, ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు అగ్గి నాగరాజు, సీనియర్ జర్నలిస్టు పీవీరావు, స్థానిక నాయకులు తన్నీరు ప్రదీప్, మైలరం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని భోజన్నపేట గ్రామానికి చెందిన జక్కం రాం నారాయణ (48) వడదెబ్బ తగిలి అస్వస్థత గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రోజువారిలా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ లో చెక్ పోస్ట్ వద్ద పని చేసి ఇంటికి చేరుకోగానే కింద పడిపోయాడు. వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లగానే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య వనిత, కొడుకు రిషేంద్ర, కూతురు సుచరిత ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపెల్లి ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## తహశీల్దార్ ను కలిసిన యాదవ సంఘం నాయకులు

**సూర్య మంథని**



ఇటీవల బదిలీ పై మంథని మండలానికి తహసీల్దార్ గా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని యాదవ సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం నాయకులు పెరవేన లింగయ్య యాదవ్, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, బోగొండ రవి యాదవ్,కనవేన రమేష్ యాదవ్, అప్పల కుమార్ యాదవ్, కనవే న ఓదెలు యాదవ్,మొగిలి శ్రీనివాస్ యాదవ్ తో పాటు మంథని శ్రీనివాస్, కన్నూరి బాపు లు పాల్గొన్నారు.

## సెక్టార్-3 సింగరేణి హై స్కూల్ లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా సెక్టార్-3, సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల, 8 ఇంక్లైన్ కాలనీ నందు ఈ వేసవి సెలవుల్లో సింగరేణి ఉద్యోగుల మరియు పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను నిర్వహించుచున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 8 ఇంక్లైన్ కాలనీ సింగరేణి ఉద్యోగుల మరియు పరిసర ప్రాంత నివసించే 8,9,10 తరగతుల మరియు ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని పాఠశాల కరెస్పాండంట్, డీజీఎం పర్సనల్ %ౖ% అధికార ప్రతినిధి అనిల్ కుమార్ తెలిపారు. అర్హత మరియు ఆసక్తి గల విద్యార్థులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ తో సింగరేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్ రావు ని సంప్రదించాలని తెలిపారు.

## ఓసీపీ-3 ఆర్వీఆర్ క్యాంపు వద్ద డీజిల్ బంక్ ను ప్రారంభించిన జిఎం

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో ఆర్వీఆర్ క్యాంపు వద్ద నూతనంగా డీజిల్ బంక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డీజిల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఓసీపీ-3 ప్రాజెక్ట్ లోని ఆర్వీఆర్ ఓబీ క్యాంప్ వద్ద 70 వేల లీటర్లు మరియు 45 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు హెచ్ఎస్డీ డీజిల్ బంక్ లను వారు ప్రారంభించారు. అనంతరం ఆర్వీఆర్ వ్యూ పాయింట్ వద్ద ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మరియు అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, సివిల్ డీజీఎం ధనుంజయ, ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్, డీజిల్ బంక్ ఇంచార్జ్ ఎస్ఇ హరి ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులు మరియు ఆర్వీఆర్ గుత్తేదారు ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

## - కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

పచ్చని ప్రకృతి రమణీయ తతో పర్యాటకులను ఆకర్షిస్తున్న పహాల్గంలో జరిగిన దాడితో భయాన క పరిస్థితులు నెలకొనేలా చేసిన ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంకసదయ్య లు అన్నారు. శుక్రవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉగ్రదాడికి నిరసనగా అందులో మరణించిన అమరవీరులకు ఆత్మ శాంతి చేకూ రాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శ న నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా పలువురు నాయకులతో కలిసి సారయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాలు కులాల ప్రజలు ఐకమత్యంతో జీవిస్తున్నారని ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాలు పంచుకుంటు న్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీరును అభివృద్ధి చేస్తుందని కున్నేలుగా పర్యాటకారంగా ఊపందుకుందని వివిధ రాష్ట్రాలు దేశాలకు చెందిన పర్యాటకులు



పహాల్గాం వెళ్తూ స్వేచ్ఛగా ప్రకృతిని ఆస్వాదిస్తున్నారని తెలిపారు కానీ ఇది ఓరువలేని ఉగ్రవాదులు పచ్చని కాశ్మీరులో అలజడి సృష్టిం చేందుకు దాడి చేశారన్నారు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకొని ఎలా కట్టడి చేయాలో ప్రత్యేక ప్రణాళిక రచించి ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. భారతదేశ శాంతిని కోరుకుంటు న్నాని అలా అని మన పౌరులపై దాడి చేసి చంపేస్తే ప్రతిఘటన కూడా తీవ్రంగా ఉండాల న్నారు. భారతదేశంలో ఎప్పుడూ ఉగ్రదాడి జరిగిన దాయాది పాకిస్తాన్ హస్తం ఉందని తేటతెల్లమైందన్నారు ఉగ్రవాదాన్ని తరాలుగా పెంచి పోషిస్తున్న పాకిస్థాన్కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. గతంలో పుల్వాను ఘటన కంటే దారుణమైన రీతిలో పహాల్గాం ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు ఈ ఘటన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నామన్నారు. ఇందులో వైఫల్యం చెందిన ఆయా విభాగాల అధికారులపై శాఖ పరమైన చర్యలు చేపడుతూ ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టి దాయాది దేశం అయినా పాకిస్థాన్కు ధీటైన సమాధానం ఇవ్వాలని ఇందుకు దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను సైతం కలుపుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య, నాయకులు తులా మనోహర్ రావు, పోచాల సదానందం గౌడ్, మాదాసి సతీష్,మంద వెంకన్న, శ్రావణ్ కుమార్, కొత్తూరు మొండయ్య, జిన్న రామచంద్రారెడ్డి, ఎనగంటి రవి, యాంసాని రాఘవులు, తాళ్లపల్లి మొగిలి, ముసుకు మధుకర్, చీర ఓదెలు, నేదురు రమేష్, అయిలయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలి

## - డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసి, నిర్దేశిం చిన లక్ష్యాలను సాధించాలని డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ , పా) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, జీఎం జి.దేవేందర్ తో కలిసి అన్ని ఏరియాల లోని జనరల్ మేనేజర్ల తో బొగ్గు ఉత్పత్తి ఉత్పాద కత పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీక రించిన తర్వాత మొదటిసారి మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భం గా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా తో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. తదనం తరం మధ్యాహ్నం ఏరియాలోని కే.కే ఓ.సీ.పీ సందర్శించారు, వ్యూ పాయింట్ నుండి కే.కే ఓ.సీ పని ప్రదేశాలు పరిశీలించడం తో పాటు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్షించారు.ఈ సంద ర్భంగా సంబంధిత అధికారులకు పలు సలహా లు, సూచనలు అందించారు. ప్రతి ఒక్కరు అం కిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు . అదేవిధంగా కే.కే ఓ.సీ.లో నిర్మిస్తున్న పి.ఓ.బి ప్లాంటును సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మందమర్రి ఏరి యాలోని అన్ని గనుల మేనేజర్లతో,అన్ని డిపార్ట్మెం ట్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీం దర్,కే.కే గ్రూప్ ఏజెంట్ డి.రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎండి.అబ్దుల్ ఖాదిర్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కే.కే.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, సివిల్ ఎస్ఈ బి.రాము, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, ఎస్టేట్ అధికారిని నవ నీత, అన్ని గనుల మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, సీనియర్ అధికారులు,సంక్షేమ అధికారులు, పాల్గొన్నారు.





# "మేడే" ను దీక్ష దినంగా నిర్వహించాలి

## - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ప్రపంచ కార్మిక దినోత్సవం మే1న మేడే నిర్వహించాలని కరపత్రాలను శనివారం కాల్వ శ్రీరాంపూర్ పెద్దమ్మ గుడి వద్ద ఆవిష్కరించారు. అనంతరం కాల్వ శ్రీరాం పూర్ సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ రోజుకు 18 గంటలు పని చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ రోజుకు 8 గంటల పని దినం కోసం,18 86 సంవత్సరంలో అమెరికా దేశంలో, చికాగో నగరంలో, హే మార్కెట్ వద్ద సమ్మెలో భాగంగా ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులపై అక్కడి ప్రభు త్వ పోలీస్ యంత్రాంగం కాల్పులు జరపడంతో అనేక మంది కార్మిక నాయకులు అమరుల య్యారని, ఆ రక్తం మడుగులో తడిసిన కార్మికుని అంగిని పైకి ఎగరేయడంతో అదే ఎర్రజెండా గా ఆవిర్భవించిందని అన్నారు. అక్కడ ఎగిరిన ఎర్ర



జెండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల ,సౌక ర్యాల, చట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి కష్టజీవులకు అండగా ఉందని అన్నారు. అందుకే మేడేను ఉత్సవంగా కాకుండా పోరాట దినంగా నిర్వహించాలని అన్నారు.చికా గో నగరంలో 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాట స్ఫూర్తితో అనేక దేశాల్లో కార్మిక వర్గం ఎర్ర జెండా అండతో తిరుగుబాటు చేసిందని, భారత దేశంలో కార్మిక వర్గం స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత అనేక పోరాటాలు, సమ్మె లు, త్యాగాలు, ఉద్యమాలు నిర్వ హించి 29 కార్మిక చట్టాలను సాధించిందని అన్నారు. మే డే రోజున ప్రతి గ్రామ వార్డు బస్తి స్థాయిలో మేడే జెండాలు ఆవిష్కరిం చాలని, మండల, పట్టణ కేంద్రాల్లో ప్రదర్శనలు సభలు నిర్వహించి, చికాగో అమరుల స్ఫూర్తితో వర్గ పోరాటాలకు సన్నద్ధం కావాలని, ఎర్రజెండా ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా మేడే నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ దొడ్డ రాజబాబు,వివిధ యూనియన్ల నాయకులు కలవేణి గట్టయ్య, చెప్యాల మహేష్,సదయ్య, శ్రీనివాస్,చల్ల రాజయ్య, లక్ష్మణ్, మదనయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### 139వ మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక

# 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

139వ "మే డే" స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దు కై పోరాడుదామని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు. శనివారం ఆర్జీ-2 డివిజన్ లోని రైల్వే సైడింగ్ వద్ద 139 వ "మే డే" పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా బి.అశోక్ మాట్లాడుతూ ..కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులు అంబానీ,అదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం రాసారని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులందరికీ ఆల్ ఇండియా వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలని ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జే.వెంకటేష్, పావురాల వెంకటి, అయిలయ్య, సదానందం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి నియోజకవర్గంలోని కళ్యా ణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు శని వారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆ ర్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబా రక్ లబ్దిదారులైన 200 మందికి 2,00,23,200 విలువ గల చెక్కులను, 250 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు 84,77,000 లక్షల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభు త్వం పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని దళారు లను నమ్మకుండా నేరుగా కార్యాలయాల నందు సంప్రదించి ప్రభుత్వ ఫలాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



వడదెబ్బకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు సూచించారు. రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల-2023 బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం కమాన్ పూర్ యందు చేపట్టడం జరిగింది. వైద్య విద్యార్థులు దత్తత తీసుకున్న కుటుంబాల వివరాలను సేకరించారు. గ్రామ ప్రజలు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, రాబోవు వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగీ మొదలైన వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రజలకు తగిన సలహాలు, సూచనలతో పాటు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే, వైద్య విద్యార్థులను సంప్రదించిన తగిన సమయంలో స్పందించి వారి యొక్క చికిత్సను ప్రత్యేక వైద్య నిపుణులచే అందించగలమని, వైద్య విద్యార్థులు గృహ సందర్శన చేసినప్పుడు తెలియజేశారు. కమ్యూనిటీ మెడిసిన్ ఇన్చార్జి హెచ్ఓడి డాక్టర్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు డా.కావ్య రాసన్, డా. అఖిల్, పి.రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు టి.నాగరాజు, డిప్యూటీడీఎంహెచ్ఓ డాక్టర్ రవి సింగ్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మా, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వచ్చి మృతి చెందిన యువకుడు

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ముద్రవేణ రాజ్ శేఖర్ శనివారం హుజురాబాద్లో జరుగుతున్న అంత్య క్రియలకు హాజరైన హుస్నాబాద్కు చెందిన ఇస్లావత్ వెంకట్ ప్రమాదవశాత్తు ముగురు కాలువలో పడగా తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందాడు. అంత్యక్రియలకు వచ్చి వెంకట్ మృతి చెందడంతో వచ్చినవారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ క్యాంప్

## - సందర్శించిన వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

విద్యతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి వాటిలో నైపుణ్యం సాధించే విధంగా వనరులను అందజేయాలని తద్వారా వారు విజయాలను సొంతం చేసుకుంటారని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్విమ్మింగ్ శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ క్యాంపులో భాగంగా విద్యార్థులకు స్విమ్మింగ్ లోని వివిధ రకాల



పద్ధతులతో పాటు సిమ్మింగ్ చేసే సమయాన పాటించేటువంటి నియమ నిబంధనలను నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ నిపుణులు సూచనలను పాటిస్తూ స్విమ్మింగ్ లో నైపుణ్యం పొందాలని సూచించారు. పలు జాగ్రత్తలను పాటిస్తూ క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని కోరారు. తల్లిదండ్రులు, విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నామని ఈ కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ గురుకుల సైనిక్ స్కూల్లో కార్యదర్శి అలుగు వర్షిణి బస

## - విద్యార్థులతో మమేకం

**సూర్య, చొప్పదండి**

టిజిఎస్డబ్ల్యుఆర్ఇఐఎస్, హైదరాబాద్ కార్యదర్శి అలగు వర్షిణి శుక్రవారం రాత్రి బసలో భాగంగా రుక్మాపూర్ లోని టిజిఎస్డబ్ల్యుఆర్ సైనిక్ స్కూల్ లో బస చేశారు. బస సమయంలో ఆమె అన్ని కార్యకలాపాలను నిశితంగా పరిశీలించార. శనివారం ఉదయం 05:30 గంటల నుండి ప్రారంభమైన 36 అబ్స్టాకల్స్ కోర్సు, డ్రిల్, శారీరక శిక్షణ, ట్రెక్కింగ్ వంటి అన్ని ఉదయం కార్యకలాపాలలో ఆమె చాలా చురుకుగా పాల్గొన్నారు. బాక్సింగ్ వ్యాయామాలు, పోటీలలో స్వయంగా పాల్గొనడంతో పాటు రెజ్లింగ్ పోటీలను చూడడంతో పాటు ఆమె టీనేజ్ బాక్సర్ లాగా తన స్టామినాను నిరూపించుక ున్నారు. రాబోయే( ఎన్డిఎ )రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంలో వారి ఉత్తమ ప్రయత్నాలను ప్రోత్సహించారు. జెఈఈ ఫలితాల్లో అత్యుత్తమ పనితీరు, ఎన్ డి ఏ రాత పరీక్షలో అర్హత సాధించడం,ఎన్ డి ఏ పూణేలో ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్గా శిక్షణ పొందుతున్న



క్యాడెట్ రామడుగు సిద్ధార్థ ద్వారా ఎస్ఎస్బి లో ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలలో సైనిక్ స్కూల్ రుక్మాపూర్ నుండి గరిష్టంగా 22 మంది క్యాడెట్లు, సొసైటీలోని అన్ని పాఠశాలల నుండి (169) ఉచిత సీట్లు సాధించడం పట్ల అభినందించారు. రాబోయే అన్ని పోటీ పరీక్షలలో రాణించాలనే వాగ్దానంతో సానుకూల సిఫార్సులతో ముందుకు రావాలని వారిని ప్రోత్సహించారు. ఎప్పుడూ బ్యాకప్, ఆకస్మిక ప్రణాళికతో ప్రత్యామ్నాయ ఎంపికను కలిగి ఉండవలసిన అవసరాన్ని కార్యదర్శి నొక్కి చెప్పారు. పారామిలిటరీ దళాలు, సివిల్ సర్వీసెస్, కస్టమ్స్, రెవెన్యూ తదితర పోటీ పరీక్షలకు సిద్ధపడటం,ఎన్ డి ఏ రాత పరీక్షలో విజయం సాధించలేని క్యాడెట్లకు అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూపీ ఎస్ సి, ఎస్ఎస్సి, బ్యాంకింగ్, ఐటీ,ఇంజనీరింగ్ విభాగాల ద్వారా అందుబ ాటులో ఉన్నాయన్నారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్ను ప్రత్యేక సంస్థగా అభివృద్ధి చేయడానికి అనేక ముఖ్యమైన అవసరాలు,అభ్యర్థనలను కార్యదర్శి అంగీకరించారు, ఇది మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్కటి అని అన్నారు. క్యాడెట్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, పరిపాలన సంస్థకు మరిన్ని పురస్కారాలను తీసుకురావడంలో, పోటీ పరీక్షలలో రాణించ డంలో పెద్ద ప్రోత్సాహాన్ని ఇచ్చారు. కార్యదర్శి వెంట జోనల్ అధికారి ఎం. భీమయ్య,జోన్ 3 అధికారిని ప్రత్యూష,హెడ్ ఆఫీస్ సిబ్బంది శర్మ, కిశోర్ పాఠశాల డైరెక్టర్ కర్నల్ కె.సి. రావు, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, ఆర్మీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాల పై చర్య తీసుకోవాలి

## - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పాఠశాల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ కోరారు. శనివారం హుజురాబాద్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పేరుతో 2023-24 విద్యా సంవత్సరం ముగియక ముందే 2025-26 విద్య సంవత్సరం అడ్మిషన్లు చేస్తూన్నారని పిఆర్ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలను నడుపుతున్నారని అన్నారు. శ్రీ కాకతీయ పాఠశాల అంటే శ్రీ చైతన్య అని మా పాఠశాలలో ప్రవేశాలు పొందాలని గ్రామాల్లో తిరుగుతు పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇ%శీ%త జరుగుతున్న అధికారులు పట్టించుకోక పోవడం ఏంటని అన్నారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ కాకతీయ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాపెల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## - మండల మాజీ ప్రజా ప్రతినిధులు

**సూర్య, వీణవంక:**



ఎల్కతుర్తిలో నేడు నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండులా తరలిరావాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వాల బాల కిషన్ రావు, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల - సాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. మండలంలోని వీణవంక వాగుపై, మానేరు వాగుపై చెక్ డ్యాంలు నిర్మించి రైతులకు పుష్కలంగా నీరు అందించిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర సాధన ఉద్యమ పార్టీగా, పదేండ్లు అధికార పార్టీగా, 17 నెలలు ప్రతిపక్ష పార్టీగా తెలంగాణ ప్రజల గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారం టీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రజతోత్సవ సభకు తరలివెళ్ళడానికి సుమారు 100 బస్ లు ఏర్పాటు చేస్తున్నట్లు, పార్టీ శ్రేణులు గ్రామగ్రామాన బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే ఈ రజతోత్సవ సభకు మండలం నుండి 6 వేలకు పైగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్ళనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ భానుచందర్, వీణవంక టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మహేష్, కృష్ణ చైతన్య, ఓరెం మధు, శ్రీకాంత్, సురేష్, శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి పూర్వ వైభవం తీసుకొస్తాం

## - దామెర సత్యం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 2024-26 కు గాను సభ్యత్వం తీసుకున్న నాయకులకు, కార్యకర్తలకు డిజిటల్ సభ్యత్వ కార్డులను రాష్ట్ర పార్టీ మాజీ అధికార ప్రతినిధి, అడ్ హక్ కమిటీ సభ్యులు దామెర సత్యం నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా దామెర సత్యం మాట్లాడుతూ త్వరలో గ్రామ, మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీలలో పదవులు పొందిన వారు పార్టీని బలోపేతం చేస్తూ, పార్టీకి పూర్వవైవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండా పరశు రాం గౌడ్ టిడిపి నాయకులు రాజా గౌడ్, చింతల వెంకటేష్, పీ. పోచయ్య, కట్కూరి అంజిరెడ్డి, డి మల్లేశం, వడ్లకొండ శ్రీనివాస్, పి మల్లయ్య, వి మల్లేశం తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థికి సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



శాతవాహన కాలనీ రేకుర్తి చెందిన ప్రభుత్వ టీచర్ మాన్వాడ శంకర్ వనజ కూతురైన మానువాడ శ్రీవిద్య బైపీసీ విభాగంలో 993/1000 ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకు సంపాదించి నందుకు గాను తాజా మాజీ కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్ సన్మానించి నారు. మరెన్నో ఉన్నంత చదు వులు అవరోధించాలని దీవించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులు, సింహాద్రి కాలనీ అధ్య క్షులు గడ్డం దామోదర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వీర వేణి ఆంజ నేయులు, ఆరేపల్లి సంపత్, గంగిపల్లి సంపత్, పెందోటవామనాచారి పాల్గొన్నారు.

# గోపాల్ రావు పేటలో అక్రమ కట్టడం కూల్చివేత

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావుపేటలో అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని శనివారం గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ జిపి సిబ్బందితో కలిసి కూల్చి వేశారు. గ్రామానికి చెందిన తాళ్లపల్లి పద్మ శ్రీ రామోజీ ఆంజనే యులు ఇనుగుర్తి సత్తమ్మ లకు ఇండ్ల సరిహద్దు లో నిర్మించిన కట్టడం విషయంపై గత కొద్ది నెలల నుండి ఒకరిపై మరొకరు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసుకున్నారు. అనంతరం పలుమార్లు డిపిఓ విచారణ కూడా చేపట్టారు. కోర్టు ఉత్తర్వుల ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఆంజనేయులు సత్తెమ్మ లు అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని సిబ్బందితో కలిసి కూల్చి వేశారు. దీంతో ఆ ప్రాంతంలో అసలేం జరుగుతుందనే విషయంపై గ్రామస్తులు ఆసక్తికరంగా చూస్తూ చర్చించు కోవడం గమనార్హం.. ఏది ఏమైనా గతంలో పనిచేసిన గ్రామస్థాయి అధికారులు కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ అక్రమ కట్టడాలను కూల్చివేయ డంలో వెనుకంజ వేశారు.. కానీ గత కొద్ది నెలల నుండి విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి శ్రీనివాస్ కోర్టు ఉత్తర్వులు ధిక్కరించకుండా తన డ్యూటీని సక్రమంగా నిర్వర్తించడంలో వెనుకంజ మాత్రం వేయలేదు.. దీంతో గోపాలరావుపేట గ్రామంలో అక్రమంగా వెలిసిన లేఔట్లలో అనుమతి ఇవ్వము అంటూ బస్టాండ్ కూడళ్లలో గ్రామ కార్యదర్శి ఫ్లెక్సీలను సైతం కట్టించారు.. దీంతో అక్రమ లేఅవుట్లు అక్రమ కట్టడాలపై కొరడా ఝులిపించడంపై గ్రామ ప్రజలు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**సూర్య, హుజురాబాద్:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్ చక్రవర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హుజురాబాద్ పట్టణానికి చెందిన ముద్రవేన రాజశేఖర్ (18) శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 19 న హుజురాబాద్ మండలం తోకలపల్లి గ్రామ సమీపంలో రోడ్డు డివైడర్ ను ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో గాయపడ్డ ఇద్దరు యువకులను హుజురాబాద్ లో ప్రథమ చికిత్స అనంతరం రాజశేఖర్ ను హన్మకొండకు మరొక యువకుడు హరిచరణ్ హైదరాబాద్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. కాగా రాజశేఖర్ శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రాజశేఖర్ ఒక్కడే కొడుకు కావడంతో వారసుడు లేకుండా పోయాడని ఆ కుటుంబ సభ్యులు తీవ్రంగా రోధించారు. కాగా శనివారం హుజురాబాద్ లో రాజశేఖర్ అంత్యక్రియలు నిర్వహించారు.

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తాం

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష - మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**- భూ భారతి చట్టంలో అంశాలను -పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడ మే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుంద న్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నా రు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతా యని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధి కారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకు ంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతుల కు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. వారస త్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమే టిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారమే 600 పిట్లకు లోబడి నిర్మించుకున్న వారిని 4 విడతలు గా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుం దని, 600 పిట్లకు ఎక్కువగా నిర్మాణం చేపట్టినాచో ప్రభుత్వం నిధులు విడుద ల చేయదని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠ శాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళ లకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయా లకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు బేసిమెంట్ పూర్తి చేసుకున్న నిమ్మన పల్లి గ్రామానికి చెందిన లబ్ది దారుడు తూముల శ్రీనివాస్ కు ప్రభుత్వం విడుదల చేసిన 1 లక్ష రూపాయల చెక్కును లబ్ధి దారునీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజయ్య , రైతులు, ప్రజాప్రతి నిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయంలో టి.జి.ఐ.పాస్ అనుమతులు జారీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ/ జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజిఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంభందిత అధికారులను ఆదేశించారు. శనివా రం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టి.ఎస్.ఐ పాస్, టి - ప్రైడ్ పై సంభందిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 27 ప్రతిపాదనలలో 21 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 6 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి వెంటనే అనుమతులు జారీ చేయాలని , జారీ చేసిన అనుమతులు ఆన్ లైన్ లో ప్రతిభ ంబించేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ - ప్రైడ్ పథకం క్రింద మంజూరు చేసిన 42 యూనిట్లు ఫైల్స్ సంపూర్ణ వివరాలు అందించాలని అన్నా రు. టీ ప్రైడ్ క్రింద అందించిన ట్రాక్టర్లను గతంలో అక్రమ ఇసుక రవాణాకు వాడుతున్నా రని, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలని అన్నారు. పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా కేసులు ఏ ట్రాక్టర్ల పైన ఉన్నాయ్, వాటికి ట్రీ ప్రైడ్ కింద ఏదైనా సబ్సిడీ ప్రతిపాదన చేశామా పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి.హన్మంత రావు, టిజిఐఐసి జోనల్ మేనేజర్ మహేశ్వర్, ట్రాన్స్పోర్ట్ అధికారి లక్ష్మణ్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ డి.స్వప్న, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల సేకరణకు రైస్ మిల్లులు సిద్ధం

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**02 సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతుల ధాన్యం సేకరించేందుకు రైస్ మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతులు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమశాతం తో విక్రయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 18 రైస్ మిల్లులు సన్న వడ్లు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నారని



కలెక్టర్ వెల్లడించారు. సరైన ప్రమాణాలతో సన్నవడ్లు విక్రయించి రైతులు ప్రభుత్వమిచ్చే బోనస్ పొందాలని సూచించారు.

# కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్రంలోనే మాడల్ గా నిలవాలి

**- క్రీడాకారులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దండి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూలు రాష్ట్రంలోనే మాడల్ గా ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు సమీపంలో ఉన్న రీజినల్ స్పోర్ట్స్ స్కూల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ అధికారులకు అభివృద్ధి పనులపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన వివిధ పనులను పరిశీలించారు. స్పోర్ట్స్ స్కూల్ చుట్టూ ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్కూల్లో క్రీడాకారులను ఆకట్టుకునేలా మొక్కలు నాటాలని, అదేవి ధంగా ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్ దగ్గర మొక్కలు నాటించాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూలు క్రీడాకారులకు తలమానికంగా నిలుస్తుందని, అందుకు తగ్గట్లు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ స్పోర్ట్స్ స్కూలు మాడల్ గా అత్యుత్తమంగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం ఎల్లవేళలా సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తారని, ఇందుకు వారిని ఆ రంగంలో ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా స్పోర్ట్స్ స్కూల్ ను తీర్చిదిద్దుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, పిఆర్ డి ఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజ య్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబుదారీ తనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితు లు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమి స్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుం దన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతిలో సులభమైన మోడల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థ ను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి మధుసూదన్ అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్, జగిత్యాల్ రూరల్ తహసీ ల్దార్ శ్రీనివాస్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని విస్మరించి పాలన చేస్తుండ్లు...

- జేఎన్‌టీయూపై మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలే - అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- పిల్లలు భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచించాలి - మానీఫెస్టోను నమ్మే ప్రజలు అవకాశం ఇచ్చిండ్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**




అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాజాన్ని విస్మరించి ప్రజాపాలన పేరుతో మోసం చేస్తూనే ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గత వారం రోజులుగా రామగిరి మండలం సెంటనరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ హక్కుల కోసం చేస్తున్న దీక్షకు ఆయన మద్దతు తెలుపుతూ శనివారం దీక్ష శిబిరాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ కళాశాలలో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జేఎన్‌టీయూలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నత విద్యను అభ్యసించి నిబంధనల ప్రకారమే పరీక్షలు రాసి వచ్చారే కానీ అనామకంగా రాలేదన్నారు. వివిధ కళాశాలలో 1100 మంది ఉన్నారని వారిని నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టకూడదన్నారు. వివిధ కళాశాలల్లో సుమారు మూడువేలకు పైగా ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానీఫెస్టోను నమ్మి ఉద్యోగులు, ప్రజలు అవకాశం ఇచ్చారనే విషయాన్ని గుర్తించాలన్నారు. అయితే ఇప్పటి వరకు మేనిఫెస్టోలో ఒక్కటి కూడా అమలు చేయలేదని, కనీసం ఉన్నతంగా చదువుకున్న వారి భవిష్యత్ గురించైనా ఆలోచన చేయాలన్నారు. ఈనాడు తమ హక్కుల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చేస్తుంటే కళాశాలలో విద్యార్థులు ఖాళీగా ఉంటున్నారని, వారి భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి పక్కనే ఉంటున్న మంథని ఎమ్మెల్యే ఒక విద్యావంతుడిగా అసిస్టెంట్ ప్రొఫె సర్ల సమస్యలపై స్పందించాలని అన్నారు. మానీఫెస్టో కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యేను నమ్మారని, అయితే మానీఫెస్టో ప్రజల ఆకాంక్ష, నమ్మకం నెరవేర్చేలా లేదన్నారు. ప్రజలను విస్మరించి మోసం చేసే మేనిఫెస్టో గా గుర్తింపు పొందే అవకాశం ఉందని, అలా జరగకుండా ప్రభుత్వం, పాలకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు తీరే వరకు మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

మంచినీటి ఎద్దడి నివారణపై

## సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో

**సూర్య, ఎలిగేడు**



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మంచి నీటి ఎద్దడి నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ రావు మాట్లాడారు.పంచాయతీ కార్యదర్శులు మండలం లో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు.కేవలం నీటి ఎద్దడి నివారణ చర్యల కొరకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలానికి రూ. 1లక్ష మంజూరి ఇచ్చాటని పేర్కొన్నారు. పైప్ లైన్ లీకేజీలు ఏర్పడిన చో వెంటనే మరమ్మత్తులు చేయించాలని, ఎక్కడైనా అనుకోకుండా నీటి ఎద్దడి ఏర్పడితే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా కు సిద్ధంగా ఉండాలని ఆదేశించినారు. తదుపరి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులను చరవాణి ద్వారా సంప్రదించి వెంటనే ఫీజ్ చెల్లించేలా చర్యలు తోసుకోవాలన్నారు.వేసవి కాలం ఎండా తీవ్రత దృష్ట్య గ్రామ పంచాయతీ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కార్మికుల ద్వారా ఉదయం 6 గం. నుండి 11 గం. వరకు జరిగేల చూడాలని,ఉపాది కూలీలకు వో ఆర్ ఎస్ పాకెట్స్ పంపిణి చేసి వడ దెబ్బ తగలకొండా వారికీ అవగాహనా కల్పించాలని కోరారు.రేషన్ కార్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, పి ఎం విశ్వకర్మ కు సంబంధించిన యుజర్ క్రియేషన్ చేయించుకొని లాగిన్ లలో పెండింగ్ లేకుండా చూడాలని, డిమాండ్ (ఇంటి పన్నులు %ఊ% నల్ల బిల్లులు) 2025-2026 కు సంబంధించి సిద్ధం చేసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ సమావేశం లో ఎం పి వో కిరణ్,మిషన్ భగీరథ ఎ ఈ సంధ్య,గ్రిడ్ ఎ ఈ శ్రావణి,పంచాయతీ పున్నమయ్య, అంజలి, హరి బాబు, సురేష్, మహేష్, పాపన్న, మాసోద్దీన్, శివ కుమార్, లలిత, శ్రవణ్ కుమార్,కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ కొవ్వొత్తులతో నివాళులు

**సూర్య, హుజురాబాద్**




పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులను కాల్చి చంపడానికి నిరసిస్తూ శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని ఆసుపత్రి ఏరియా వద్ద పలువురు కొవ్వొత్తులతో మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సామాజికవేత్త తిప్పారపు శ్రీనివాస్, ఇసాక్, సిమంగళం మహేష్, ముద్రకోల ఆనంద్, కూడికల అశోక్, మండ సతీష్, వేలూరి గిరిధర్, చందు, భరత్, రఘు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయ చేసి ఆదుకోండి

- క్యాన్సర్ బాధితుని అభ్యర్ధన...


**సూర్య ఎలిగేడు**



ఆ కుటుంబం పై విధి పగబట్టింది.క్యాన్సర్ మహమ్మారి అతని కాటేసింది. చికిత్స కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అప్పులపాలై ఆ కుటుంబం ఆర్థికంగా చితికి పోయింది .ప్రైవేట్ ఉపాధ్యాయునిగా ఎందరికో విద్యాదానం చేసిన అతను చేతిలో చిల్లిగవ్వలేక దాతల అపన్న హస్తం కోసం అభ్యర్థిస్తూ ఎదురు చూస్తున్నాడు. ఎలిగేడు మండలం శివపల్లి ఎస్సీ కాలనీలోని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తాండ్ర భూమయ్య (49) అనే వ్యక్తి ఏడాదిన్నరగా గొంతు క్యాన్సర్ వ్యాధి సోకి బాధపడుతున్నాడు.అతనికి భార్య కౌసల్య పెళ్లీడుకు వచ్చిన ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఉన్నత విద్య అభ్యసించిన అతను 20 ఏళ్లకు పైగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా పనిచేసి కుటుంబాన్ని పోషించుకున్నాడు. ఆ కుటుంబ జీవనం సాఫీగా సాగుతున్న తరుణంలో అతనికి క్యాన్సర్ వ్యాధి సోకడంతో ఆ కుటుంబం ఆర్థికంగా చితికి పోయి కోలుకోలేని దీనస్థితికి చేరుకుంది.చికిత్స కోసం రూ.3లక్షలకు పైగా ఖర్చు చేశారు. 35సార్లు రేడియేషన్,18 సార్లు కీమోథెరపీ చేయించినట్లు బాధితుడు తెలిపారు. ప్రతినెల రూ.25 వేల వరకు చికిత్సకు ఖర్చు అవుతుండడంతో చికిత్స చేయించుకోలేని పరిస్థితి చేరుకున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల కోసం కూడబెట్టుకున్న డబ్బు ఆసుపత్రుల్లో ఖర్చుకావడంతో అప్పులు పెరుగుతున్నాయని తెలిపారు. చిన్న కూతురు ఇంటర్మీడియట్ చదువుతుండగా పెద్ద కూతురు చదువు మానేసి ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేయడం వల్ల వచ్చిన డబ్బుతో చికిత్స చేయించుకుంటూ రేషన్ బియ్యంతోనే పూట గడుపుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవనిఆర్థికంగా నష్టపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని భూమయ్య కౌసల్య దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, మానవతా వాదులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ప్రాధేయ పడుతున్నారు.

## బదిలీ అయిన న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కోర్టులో న్యాయమూర్తులుగా పనిచేసి బదిలీ పై వెళ్తున్న పాలడుగుల అలేఖ్య, గేదెం స్వాతి లను శనివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ వీడ్కోలు సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి పిబి. కిరణ్ కుమార్, మొదటి అదనపు మేజిస్ట్రేట్ పద్మ సాయి శ్రీ, బార్ అసోసియేషన్ హుజురాబాద్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షుడు నూతాల శ్రీనివాస్, మహిళా ఈసీ మెంబర్ శిరీష, గ్రంథాలయ కార్యదర్శి చౌడమల్ల భాను కిరణ్, సీనియర్ న్యాయవాదులు కేసరి శేషయ్య, కంకణాల భగవాన్ రెడ్డి, కే. విజయ రెడ్డి, వీరసేన రెడ్డి, సమ్మిరెడ్డి, భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పహెల్గాం మృతులకు నివాళి


**సూర్య జగిత్యాల**




ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత దేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని మహిళా ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో నిరాయుదులైన అమాయక హిందూ యాత్రికులపై దాడి చేసి నరమేధాన్ని సృష్టించడాన్ని నిరసిస్తూ జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసిల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళ నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదులు అత్యంత దారుణంగా భార్యల ముందు భర్తలను, పిల్లల ముందు తండ్రులను వారి గుర్తింపు అడిగి హిందువులు అని నిర్ధారించుకుని పాశ వికంగా హత్య చేయడం మహిళా లోకాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రవాద పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేస్తేనే భారత్ లో శాంతి నెలకొంటుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైన యావత్ మహిళా లోకం మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు భీమనాతిని ఉమాదేవి, మీనాక్షి, సింగం పద్మ, మాధవి, లక్ష్మి, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ - పేద ముస్లిం వర్గాలకు వరం

**సూర్య మానకొండూర్**



మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో.. వక్ఫ్ చట్ట సవరణ 2025 జన జాగరణ అభియాన్ మండల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, బిజెపి జిల్లా కార్యదర్శి సి.హెచ్ నరసింహ రాజు హాజరై మాట్లాడుతూ....ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ముస్లిం ప్రజలకు లబ్ధి చేకూరేలా చటాన్ని రూపొందించారని అన్నారు. ఇకనుండి వక్ఫ్ బోర్డు ద్వారా ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే కోర్టులకు వెళ్లే విధంగా చట్ట రూపకల్పన చేశారు. వక్ఫ్ ఆస్తులను కేవలం కొన్ని వర్గాలకే లబ్ధి ఉండేది అన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిం యేతర సభ్యులను కూడా ఇద్దరు వ్యక్తులను జోడించడం శుభ పరిణామం అని అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ముస్లిం మెప్పు కోసం పని చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మియాపురం లక్ష్మణాచారి, నాయకులు మార్కొండ రమేష్ పటేల్, ఎదులాపురం అశ్విన్ తేజ, పోచంపల్లి శ్రీనివాస్, మీసా రమణయ్య, గాడిచర్ల భూమయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మాచర్ల కోటేశ్వర్, మంద శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, పిట్టల అజయ్, తంగళ్ళపల్లి సంపత్, నందగిరి బలరాం, కొండ్ర వరప్రసాద్, వైద వైదిక రావు, పుడిచెర్ల మహేందర్, బండి మహేష్, మాదాసు కుమారస్వామి, కమటం సతీష్,మియాపురం ఫణీంద్ర చారి, వంగల విష్ణు, రమణాచారి, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని

## స్కానింగ్ సెంటర్ లను ఉపేక్షించేది లేదు

-జిల్లా వైద్యాధికారి వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి

**సూర్య-గోదావరిఖని**




పెద్దపల్లి జిల్లాలో అనుమతులు లేని స్కానింగ్ సెంటర్ లను సీజ్ చేయడంతో పాటు చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని పట్టణంలోని మమత హాస్పిటల్ లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ మిషన్ ను ఆమె గుర్తించారు. అయితే ఈ సమయంలో తనిఖీ నిమిత్తం మమత ఆసుపత్రికి వెళ్లిన వైద్యాధికారునికి చేదు అనుభవం ఎదురయింది. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వ్యక్తిని స్కానింగ్ మిషన్ ఎక్కడ ఉందో చూపెట్టాలంటూ అడగడంతో అతను సరియైన రీతిలో సమాధానం చెప్పకపోగా, బాత్రూం ను చూపించడంతో ఆమె కోపోద్రిక్తురాలైంది. స్కానింగ్ మిషన్ ఉన్న గదిని చూపించండి అంటే బాత్రూం చూపిస్తావా అంటూ సదరు వ్యక్తిపై జిల్లా వైద్యాధికారిణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సదరు ఆసుపత్రి నిర్వాహకులు తప్పుడు విధానంలో వైద్యాధికారిణి తమ ఆసుపత్రికి చెందిన వ్యక్తిపై దురుసుగా ప్రవర్తించారు అంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం కొసమెరుపు.

# 'ఖని' లో పోలీసుల మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్

## -శాంతి భద్రతలను పరిరక్షించచడానికే మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ -పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్

**సూర్య-గోదావరిఖని:**
పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం పోలీసుల మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ జరిగింది. ఆందోళనలు, అల్లర్ల సమయంలో పోలీసులు ఎలా స్పందించాలనే దానిపై ఒక అభ్యాస వ్యాయామం గా మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ఉంటుంది. ఈ అభ్యాస వ్యాయామ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ హాజరై మాట్లాడారు. అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను నియంత్రించుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి అనే విషయాలను ఇక్కడ వివరించడం జరుగుతుందని తెలిపారు. అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు



గోదావరిఖని-1 టౌన్, రామగుండం సర్కిల్ సివిల్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించచడం జరిగిందని చెప్పారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జ్ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేయించారు. ఇంకా ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని-1 టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్ఐ రమేష్, భూమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**సూర్య, చొప్పదండి**
శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలో శనివారం పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.



పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదిగా పుర వీధుల గుండా పోలీస్ స్టేషన్ వరకు 100 మంది ప్రత్యేక పోలీస్ లు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు నిత్యం అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్,రామడుగు ,గంగాధర పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి బీసీ సంఘం ఆధ్వర్యంలో కొవత్తులతో నివాళులు

**సూర్య కరీంనగర్**
కాశ్మీర్ పహాల్గంలో భారతీయులపై జరిగిన టెర్రరిస్టులు దాడికి నిరసనగా టెర్రరిస్టుల దాడిలో చనిపోయిన వారి ఆత్మ శాంతించాలని బీసీ సంక్షేమ




మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచ మల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవత్తులతో నివాళుల కార్యక్రవ ంలో కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ గారు , తహశీల్దార్ నరేంద్ర గారు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్ లు పాల్గొని నివాళులు అర్పిం చారు. అనంతరం ఆర్డీఓ మహేశ్వర్ సార్ మాట్లాడుతూ నిరాయు దులైన పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం హేయమైన చర్య అని అన్నారు.ఈ దాడిని దేశంలోని ప్రజలం దరూ ముక్తకంఠం తో ఖండించాల్సిన విషయమని అన్నారు. భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధా కరమని చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని తీవ్రవాదులను అత్యం త కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్ , నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , గిర్దావార్ పట్టేంశ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్ , మంతెన కిరణ్ , దుంపటపల్లి మురళి , మహిళా సంఘం అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ , యువజన సంఘం జిల్లా కార్యదర్శి శీలం అజయ్ కుమార్, జిల్లా నాయకులు ఆకుల సురేష్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, వాయిల రాజకుమార్ , సాయిరి శరత్ కుమార్ , పురుషోత్తం ఆశిష్ గౌడ్, పి.శ్రీనివాస్, రఘు మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని అంతం చేయాలి.

### - జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పహెల్గాం మృతులకు నివాళి.

**సూర్య జగిత్యాల :**
ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలుచేస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని మహిళా ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో నిరాయుధులైన అమాయక హిందూ యాత్రికులపై దాడి చేసి నరమేధాన్ని సృష్టించడాన్ని నిరసిస్తూ జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసిల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళ నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదులు అత్యంత దారుణంగా భార్యల ముందు భర్తలను, పిల్లల ముందు తండ్రులను వారి గుర్తింపు అడిగి హిందువులు అని నిర్ధారించుకుని పాశ వికంగా హత్య చేయడం మహిళా లోకాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రవాద పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేస్తేనే భారత్ లో శాంతి నెలకొంటుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైన యావత్ మహిళా లోకం మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు భీమనాతిని ఉమాదేవి, మీనాక్షి, సింగం పద్మ, మాధవి, లక్ష్మి, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా ముస్లింల కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**
జమ్మూకాశ్మీర్‌లోని పహల గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఎల్లారెడ్డిపేట మండల ముస్లిం కమిటీ సభ్యులు కొవ్వొత్తుల ర్యాలీ




నిర్వహించారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకూ ప్రదర్శన చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు షాదుల్ల, యూత్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గౌస్, జహంగీర్, అయూబ్, సాహెబ్ భాయ్, చంద్ పాషా,జబ్బర్, డాక్టర్ అహ్మద్,లాల్ మహమ్మద్, షాదుల్, దర్వేష్, గౌస్, సమద్, రహీం, జీషాన్, ఫారూక్, నదీం, బాబా, కరీం పాల్గొన్నారు.

## రామడుగులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టిన అధికారులు

**సూర్య రామడుగు**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా శనివారం రామ డుగు మండల కేంద్రంలో



ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వరి సిబ్బందితో కలిసి దరఖాస్తు చేసుకున్న వారి ఇల్లు వద్దకు వెళ్లి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత సెంటర్లకు గ్రాండ్ లుక్ వచ్చేలా తీర్చిదిద్దండి..

### - ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏ ఇబ్బందులు రావద్దు
### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
### - కరీంనగర్ లోని భవిత సెంటర్ సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లు వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా క్రియేటివిటీనీ ప్రదర్శించి ఆధునీకరిం చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



అధికారులను ఆదేశించారు. కరీంనగర్లోని ముక్రాంపురంలో ఉన్న భవిత సెంటర్ ను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. జిల్లాలో 16 భవిత సెంటర్ లను ఆధునీకరిస్తున్న నేపథ్యంలో అధికారులకు దేశానిర్దేశం చేశారు. భవిత సెంటర్ లను ఏ విధంగా తీర్చిదిద్దాలి.. ఏ ఏ పనులు చేపట్టాలి.. పిల్లలకు ఆకట్టుకునేలా ఆధునీకరించే పనులు చేపట్టాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముక్రంపుర లోని భవిత సెంటర్ ను మొదట ఒక మోడల్ గా గ్రాండ్ లుక్ ఉండేలా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ పిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా భవిత సెంటర్లు దోహదపడాలని, ఆ విధంగా వాటిని తయారు చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భవిత సెంటర్లలో వాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా సెంటర్ల అభివృద్ధి కోసం తాము నిరంతరం ముందుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసి డివో కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చలో వరంగల్ కు పెద్ద ఎత్తున తరలిరావాలి...

**సూర్య కోరుట్ల ప్రతినిధి**
ఆదివారం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభలు భారీ ఎత్తున కార్యకర్తలు,ప్రజలు తరలిరావాలని,కోరుట్ల పట్టణ 20 వార్డు ఇంచార్జీ భూపెల్లి నగేశ్



అన్నారు,శనివారం వారు వార్డులో రజతోత్సవ సభకు సంబందించిన కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ తెచ్చిన,తెలంగాణ లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ రజతోత్సవం జరుపుకోవటం ఎంతో ఆనందమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బింగి సంతోష్, కటకం రవి, నూనె పోశెట్టి, నూనె రాములు, నూనె నారాయణ, ఇప్ప సాయిలు, సాయిలు, సరిత, రాజవ్వ, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## అనాధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన జూనియర్ కేటీఆర్..

**సూర్య రామడుగు**
రామడుగు మండల మాజీ ఎంపీ పీ కలిగేటి కవిత లక్ష్మణ్ దంప తుల కుమారుడు కలిగేటి తారక రామారావు (జూనియర్ కేటీఆర్) పుట్టినరోజును పురస్కరించుకొని



శనివారం వెలిచాల గ్రామంలోని ప్రశాంత్ భవనంలో వృద్ధాశ్రమ అనాధ పిల్లల ఆశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆశ్రమము యొక్క ఇన్చార్జ్ సిస్టర్స్ ఇందూరి శైలి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.


## వివేకానంద వాకర్స్ ఆధ్వర్యంలో పహాల్గామ మృతులకునివాళి.

**సూర్య రామడుగ**
రామడుగు మండల కేంద్రంలో శనివారం వివేకానంద వాకర్స్ ఆధ్వర్యంలో ఇటీవల కాశ్మీర్లోని పహాల్గామలో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐతర వేణి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందువులను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో మారణ కాండను సృష్టించి చాలామంది మన భారతదేశ పౌరులు అమరులయ్యారు. ఉగ్రవాదులను బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భారతదేశ ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వ బలగాలతో గట్టి భద్రత ఏర్పాటు చేసి ప్రజలను కాపాడాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐతర వేణి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కడారి బీరయ్య రామకృష్ణ ప్రధాన కార్యదర్శి సముద్రాల నారాయణ అలావుద్దీన్ సహాయ కార్యదర్శి ముత్యాల శంకర్ సభ్యులు జవాజీ మల్లయ్య సముద్రాల రమేష్ సముద్రాల రవి రాగం మహేష్ జక్కుల శ్రీనివాస్ ఆశాలు మున్న గాలిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

## - మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్.

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకూరు రవీందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్లు అధికారంలో ఉండి బడుగు బలహీన వర్గాలకు ఏం ఒరగబెట్టిందని రజితోత్సవ సభ జరుపుతుందో ప్రజలకు చెప్పాలని కెసిఆర్ ను కేటీఆర్ ను మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ డిమాండ్ చేశారు. కెసిఆర్ కు కనక చిత్తశుద్ధి ఉంటే బిసి, ఎస్సీ ఎస్టీ లకు పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దొరల పాలన చేసి అప్పులపాలు చేశాడని, కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఒక్కొక్కరి గోదాములలో లక్షల కోట్లు ఉన్నట్లు ఆయన మరోసారి ధ్వజమెత్తారు. 6వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లు అప్పుల పాలు చేసి, బూటకపు మాటలతో అర చేతిలో వైకుంఠం చూపరన్నారు. వందల మంది దళిత బహుజనులు అసువులు బాసి ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. శ్రీకాంతా చారీ మొదలుకొని పోలీస్ కిష్టయ్య వరకు ఆత్మార్పణ చేశారని, కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆచార్య జయ శంకర్, ఆలే నరేంద్ర లాంటి ఎందరో బహుజన నాయకులు పోరాటానికి ఊతమిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం కోసం సబ్బండా కులాలు, సకల జనులు ఆత్మ గౌరవం కోసం పోరాడారన్నారు. దళిత బహుజనుల పోరాటంతో సాధించిన తెలంగాణాలో కేసీఆర్ కుటుంబం మాత్రం అధికారం అనుభవించిందని, వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నదని అన్నారు. బిఆర్ఎస్ హాయములో బహుజనులు బాగుపడ్డదే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రిని చేసి తను కాపాల కుక్కలా ఉంటానని మాట తప్పి, దళితులకు మూడెకరాల భూమి ఇచ్చినందుకు రజతోత్సవ సభలు జరుపుతున్నారా అని ఎద్దేవా చేశారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యా, లక్ష ఉద్యోగాలని చెప్పి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టినందుక ఈ రజితోత్సవ సభలంటూ దుయ్యబట్టారు. దళిత బంధు, బీసీ బంధు, రైతు బంధు, డబుల్ బెడ్ రూములు, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల పంపిణి స్కీంలను పక్కకు పెట్టి కారణం రేసు ఫార్ములా, భూ ధందాలు, కాళేశ్వరం ప్రాజెక్ట్, లిక్కర్ స్కాంలతో అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించిందని, కులగణనలో పాల్గొనకుండా బహుజన సమాజాన్ని అవమాన పరిచిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ కులాల వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెడితే కేసీఆర్, కేటీఆర్ హాజరు కాకుండా ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టారన్నారు. ఆత్మ గౌరవ భవనాలని బీసీ కులాలను విడదీసి కేవలం జెండాలు మోయడానికి జై కొట్టడానికి, ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీ సమాజాన్ని ఉపయోగించుకుందన్నారు. ప్రత్యేక తెలంగాణాలో కుటీర పరిశ్రమలు నెలకొల్పి కుల వృత్తులు ఆవిష్కరించబడుతాయని నమ్మిన కులాలకు గోర్లు బర్లు చేపల పేరు జెప్పి వారి జీవనోపాధిని కొల్లగొట్టిందన్నారు. గత 24 సంవత్సరాల నుండి పార్టీ అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యమంత్రి మంత్రి పదవులు తమ కుటింబీకులే అనుభవిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని, ప్రజా ప్రాతినిధ్యాన్ని పక్కకు పెడిదే గత ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పక్కకు పెట్టారన్నారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకొని బహుజన సమాజ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే రజతోత్సవ సభలో పార్టీ అధ్యక్ష పదవి బీసీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ప్రతిపాదించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాని పక్షములో చైతన్య పూరీతమైన బహుజన సమాజం రాబోయే కాలములో ఆ ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీని బంగాళఖాతములో కలపడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రామోజీ రాజుకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసరి శ్రీనివాస్, చీకుట్ల సదానందం, గంగుల లింగం కుమార్ యాదవ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, పోతర్ల శివాంజనేయులు, కక్కెర్ల సంపత్ కుమార్ గౌడ్, చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

## -మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క-కొమురయ్య గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని రామగిరి మండల మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ అన్నారు. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాప్పన్న, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోశం, నవాబ్ పేట్ గ్రామ శాఖ అయిందల కొమురయ్య ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకొని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమిద్ధమని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని కించ పరిచే విధంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం




అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంపైనే ఉందని నాయకులు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మద్దెల భూమయ్య, మద్దెల పోచమల్లు, మల్లూరి మల్లారెడ్డి, ఇమ్మడిశెట్టి సారయ్య, బొంతల ఓదెలు, డాక్టర్ రామచంద్ర రెడ్డి, సుంకరి కొమురయ్య, ఐలి కుమార్, రామినేని రవి, కట్ట కిరణ్, గంధం అభి, మేదరి రాజలింగు, గాజుల శ్రీనివాస్, అందాల రాజయ్య, బుద్ధార్తి రమేష్, రెండ్ల రాజమల్లు, అయిం దాల గట్టయ్య, ఉడత శంకర్ యాదవ్, రామగిరి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ముచ్చ కుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్

## - మండలానికి 737 ఇంద్రమ్మ ఇండ్ల మంజూరు

**సూర్య - మానకొండూర్**



ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఏ మాత్రం పక్కదోవ పట్టకుండా అర్హులైన వారికే ఇళ్లను కేటాయించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల గుర్తింపునకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే ఏప్రిల్ 30వ తేదీలోపు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని క్షేత్రస్థాయిలోని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలను ఇచ్చింది. ఇందులో భాగంగా శనివారం మానకొండూర్ మండలం లలితాపూర్ గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల జాబితాను ఫీల్డ్ వెరిఫికేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వరలక్ష్మి మాట్లాడుతూ ఇంద్రమ్మ కమిటీలో ఇచ్చిన లబ్ధిదారుల పేర్లను క్షేత్రస్థాయిలో ప్రభుత్వ 20 రకాల నిబంధనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియలో వేగం పెంచాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 30వ తేదీలోపు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి ఫైనల్ జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. మానకొండూరు మండలానికి 737 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం కొరకు మండలానికి ఆరుగురిని గెజిటెడ్ అధికారులను నియమించామని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శి తో గెజిటెడ్ అధికారులు గ్రామాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తారని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం 2025, పేదల జీవితాల్లో గణనీయమైన మార్పుకు నాంది పలకనుందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుం బాలకు నిజమైన గృహ కల నెరవేరబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవిత,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఫేక్ న్యూస్ పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

**సూర్య జగిత్యాల**



సామాజిక మాధ్యమాల్లో తప్పుడు, కల్పిత సమాచారాన్ని, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్టులు, వీసాలను కూడా రద్దు చేయించొచ్చని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్, ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానాలు సందేహాలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా ,ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.

### నేటి బిఆరెస్ రాజితోత్సవ సభకు

# డప్పు దండోరాతో ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**



నేడు బిఆరెస్ పార్టీ తలపెట్టిన రాజీతో త్సవ సభకు చొప్పదండి నియోజకవర్గం నుండి ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ శనివారం బూర్గుపల్లి లో దండోరా వేయించి ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమ కార్యసాదకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్కతుర్తిలో జరుగబోయే సభకు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. బిఆరెస్ పార్టీ ఆవిర్భావం 25సంవత్సరాల రజితోత్సవంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# సామాజిక "సేవ"లో "లక్ష్మీనరసింహస్వామి" సంఘం...

## ఆపదలో "అపన్న హస్తం" లా ఆదుకుంటూ...

## చలివేంద్రాలతో ప్రజల "దాహం తీర్చుతూ"....

**సూర్య రామడుగు**



ఆపదలో ఉన్నవారికి తమకు తోచిన విధంగా ఆర్థిక సాయం చేస్తూ వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తో పాటు పలు సామాజిక సేవలను అందిస్తూ గ్రామ ప్రజల నుండి మన్నలను పొందుతున్న సంఘం మరి ఏంటో మీరే చదవండి... వివరాలలోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి స్వచ్ఛంద సేవా సంస్థను కొంతమందితో 2023 లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా సంఘం తొలి రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినహరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. తదనంతరం అనాథ పిల్లలకు ఆపదలో ఉన్నవారికి అనారోగ్యానికి గురైన వారికి తమకు తోచిన విధంగా విరాళాలతోపాటు నిత్యావసర వస్తువులను సైతం సేకరించి వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్నారు. గత రెండేళ్ల నుండి వేసవికాలం లో గ్రామంలోని బస్టాండు అంబేద్కర్ చౌరస్తాలలో తడకలతో కూడిన చలువ పందిర్లు వేసి చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలు ప్రయాణికుల దాహార్తిని తీర్చుతున్నారు. చలివేంద్రాలు హరితహారం ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం తో పాటు నిత్యవసర వస్తువులను ఇంకా పలు రకాల సామాజిక సేవలను చేస్తూ శ్రీలక్ష్మీ నరసింహా స్వామి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు ఒద్దుల హనుమంత రెడ్డి ముదిగంటి మధుకర్ రెడ్డి అధ్యక్షులు దాసరి కనకయ్య ప్రధాన కార్యదర్శి దాసరి రవి శాస్త్రి ఉపాధ్యక్షులు మేక సాయి కోశాధికారి దాసరి మల్లేశం ప్రచార కార్యదర్శి వద్ధూరు సిద్దు కార్యవర్గ సభ్యులు తడగొండ మల్లేశం సంఘం సభ్యుల సంయుక్త సహకారంతో ముందుకు సాగుతూ ప్రజల నుండి మెప్పు పొందుతున్నారు.

# సంఘ విద్రోహ చర్యలు తగ్గుముఖం పట్టడానికి సీసీ కెమెరాలు దోహదం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో సీసీ కెమెరాల ప్రారంభం

**సూర్య,వేములవాడ:**



వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో నూతన సీసీ కెమెరా లను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నిఘా కేంద్రాలను వేములవాడ పట్టణం, పరిసర ప్రాంతాలు, అన్ని దారులను కలుపుతూ అమార్చడం అభినందనీయం అని కొనియాడారు. కొన్ని ప్రాంతాల్లో 15రోజుల పాటు నిక్షిప్తం చేసే అవకాశం ఉందనీ, దొంగతనాలు, మర్డర్లు, సంఘ విద్రోహ చర్యలు తగ్గుముఖం పట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాన్నారు. బహుశా మూడు మసాల క్రితం బాలికను కిడ్నాప్ చేసిన మూడు రోజుల్లో కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందనీ, పోలీసు శాఖ వారు కృషి అభినదనీయం దసరా రోజు కూడా డ్యూటీ చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి పోలీసు కుటుంబ పిల్లలకు కలిసి యంగ్ ఇండియ`హా స్కూల్ ఎర్పాటు చేస్తున్నారనీ, ప్రతినిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందనీ, రుద్రంగి పోలీసు స్టేషన్ నిర్మాణం కోసం 2.50కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ, వేములవాడలో ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్, జిల్లా కేంద్రంలో మహిళా, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ రావాల్సిన అవసరం ఉందన్నారు.మోడల్ పోలీస్ స్టేషన్ గురించి అసెంబ్లీ జీరో ఆవర్ లో భద్రత అంశాలపై చర్చించాననీ, భవిష్యత్ లో వచ్చే అవకాశం ఉందనీ, నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే క్యాంప్ కార్యాలయాన్ని డీఎస్పీ కార్యాలయనికి అప్పగించడం జరిగిందన్నారు.ఐజీ రమేష్ రెడ్డి కోరిన వెంటనే భవనం అప్పగించడం జరిగిందనీ, భవిష్యత్ లో ఇతర ఆఫీసులకు వాడుకుందామన్నారు.భవిష్యత్ లో కూడా ఫ్రెండ్లీ పోలీసుకు అర్థం చెప్పేలా పోలీసుల విధులు నిర్వర్తించాలనీ, రిసెప్షన్ దగ్గర నుండి అధికారి వరకు స్టేషన్ కు వచ్చిన అందరికీ సౌకర్యాలు కల్పించాలన్నారు.పిటిషన్లు రాయడంలో తప్పులు లేకుండా చూడాలనీ,పిటిషన్ దారులు చెప్పినట్లే పిర్యాదులు రాయాలి ఎట్టి పరిస్థితుల్లో మార్చవద్దన్నారు.పాత పద్ధతులను మానుకోవాలి, అంతేగానీ మీకు నచ్చినట్లు రాయకూడదనీ తెలిపారు.పిటిషన్ మార్చడంతో బాధితులకు అన్యాయం జరుగుతు ందన్నారు.1 శతం కూడా అన్యాయం జరగవద్దన్నారు. రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉంచేలా చూడాలన్నారు.టెంపుల్ సిటీ లు గనుక 11:30 గంటల వరకు తెరిచి ఉంచేలా చూడాలనీ, దుకాణదారులను పోలీసులు ఇబ్బందులు పెట్టవద్దన్నారు.భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మనం చొరవ తీసుకోవా లన్నారు.గంజాయ్, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనీ,మాదకద్రవ్యాల నివారణకు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామన్నారు .ప్రజలు, ప్రముఖులు కూడా కృషి చేయాలనీ పేర్కొన్నారు.రాజన్న ఆలయ గంటల అన్ అభివృద్ధి కొరకు నిష్టతో, కంకణ బద్దులమై పని చేస్తున్నామని, ఆదివారం శృంగేరీ పీఠం కు వెళ్ళి తుది అనుమతులు తీసుకువస్తామన్నారు. పట్టణాన్ని, ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, అభివృద్ధి జరగాలంటే ఇబ్బందుకు తప్పవనీ, అయినప్పటికీ వారికి న్యాయం చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. సాగునీటి, త్రాగునీటి రంగంలో రైతన్నలు, నేతన్నలు, శాంతి భద్రతలు అన్ని రంగాల్లో ముందుకు వెళు _న్నామని, దేవస్థానం ఆధ్వర్యంలో 12లక్షలతో 113 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన ్నారు.సహకరించిన ఆలయ ఈవో, కమీషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలన్నారు.

## తక్కల్లపల్లిలో ముందస్తు బడిబాట

**సూర్య - కథలాపూర్**




మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాల, పోచమ్మ వాడ పాఠశాల ఉపాద్యాయుల ఆద్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి, జయలక్ష్మి, రమేశ్, మహేందర్, ప్రసన్న, మహేష్ తదితరులు ఉన్నారు.

## మంత్రులను కలసిన మహ్మద్ షాకీర్ సిద్ధికి..

**సూర్య మెట్‌పల్లి:-**



రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు మహ్మద్ షాకీర్ సిద్ధికి శనివారం హైదారాబాద్ లోని మంత్రుల నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మెట్‌పల్లి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## గుండ్రప్ప శివాలయంలో పంచామృతాభిషేకం, అన్నపూజ

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాలలో స్వయంబు శివా లింగం అయినట్టి గుండ్రప్ప ఆలయంలో మాస శివరాత్రి పురస్కరించుకొని పంచామృతాభిషేకం, అన్నపూజ మరియు హనుమాన్ దేవాలయంలో శ్రీరామనమ సంకీర్తన,లింగష్టక శ్రీహనుమాన్ దండక చాలీసా పారాయణం చేసిన భక్తులు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అందరికోసం న్యాయ విజ్ఞాన సదస్సులు..సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు

**సూర్య మెట్‌పల్లి:-**




సమాజం లోని అన్నీ వర్గాల ప్రజలకు న్యాయ విజ్ఞానం అందించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నాం అని సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సదస్సుకి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. న్యాయరంగానికి సంబం ధించిన జడ్జీలు, న్యాయవాదులు, పోలీసులు కూడా నిత్య విద్యార్థులేనని, ప్రతి ఒక్కరూ సబ్జెక్ట్ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నరసయ్య, కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, దయ్యా రాజారాం లు వివిధ సామాజిక అంశాలు, చట్టాలపై ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీని వాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ , లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, దయాకర్ వర్మ, శేఖర్, నర్సయ్య, గోపి, వెంకటేష్, రాజేశ్వర్ గౌడ్ మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహిత హత్య

**సూర్య మంథని**



మంథని మండలం లక్కేపూర్ గ్రామ శివారులో వివాహిత హత్యకు గురైంది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మాసు రమాదేవి (36) ఈనెల 25 శుక్రవారం రోజు ఇంట్లో నుండి బయలుదేరి అదే మండలానికి చెందిన శెట్ పల్లి గ్రామానికి వెళ్లి వస్తానని తిరిగి రాత్రి వరకు ఇంటికి రాలేదని, శనివారం గుర్తు తెలియని మహిళా మృతదేహం లక్కేపూర్ గ్రామ శివారులో ఉందని తెలియగా మృతురాలి భర్త మాసు సత్యనారాయణ, బంధువులు వచ్చి చూసి రమాదేవి మృతదేహంగా గుర్తించారు. తన భార్యను హత్య చేసినట్లు నిర్ధారించుకొని, తన భార్యకు పరిచయస్తుడైన పండుగు మొగిలిపై అనుమానం ఉందని భర్త మాసు సత్యనారాయణ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు మంథని సిఐ బి. రాజు గౌడ్ పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని బార్ అండ్ వైన్స్, పర్మిట్ రూములలో పరిశు భ్రత, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు. తాజా ఆహారాన్ని మాత్రమే విని యోగదారులకు అందించాలని సూచించారు. నిలువ ఉంచిన ఆహారం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్, షాప్ లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 8000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది. ట్రేడ్ లైసెన్స్ లేని వారు తొందర తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలా పాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో %ాఔవీ%-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



ప్రభుత్వ ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్స్ గా పేరు మారుస్తూ (జి.ఓ.యం.యస్) నెం 71 హెల్త్ మెడికల్ , ఫ్యామిలీ వెల్ఫేర్ (జీ ) డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి, హెల్త్ మినిస్టర్ కు (టీ.జీ. పీ. ఏ )రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి ఉదయ్ ప్రసాద్ ( కోరుట్ల ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్) కృతజ్ఞతలు తెలిపినారు.తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గత ఏడాది 21.02.24 రోజున రిప్రజెంటేషన్ ఇవ్వడంతో 2213/ప్లానింగ్ ఏ/2024 ద్వారా ప్రభుత్వానికి రికమెండ్ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పంపడం జరిగింది అట్టి లేఖలో వివరించిన ప్రకారం ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిన్నటి రోజున దానికి కావలసిన జీవోలను రిలీజ్ చేసి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.

## భగవద్గీత కు,భారత నాట్యశాస్త్రానికి యునెష్కో గుర్తింపుపై హర్షం

**సూర్య,రాయికల్**



హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత కు, భారత నాట్య శాస్త్రానికి యునెష్కో గుర్తింపు లభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ,పాఠ్యాంశాలలో భగవద్గీత ను చేర్చాలని ప్రధాన మంత్రి కార్యాలయ న్యూఢిల్లీకి, జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించి నట్లు టివైఎంఎస్ఈయు రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అలాగే ఆర్టికల్ 30 ఎ లో సమానత్వం లోపించినదని అన్య మతస్థులు వారి వారి పాఠశాలల్లో వారి మతానికి సంబంధించినవి బోధించుకోవచ్చని హిందువులు మాత్రం తమ సనాతన ధర్మాన్ని బోధించుకోరాదని ఈ అసంబద్ధమైన ఆర్టికల్ 30 ఎ ను సవరించి పాఠశాలల్లో భగవద్గీతను ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు, సునితావిలియమ్స్ తొమ్మిది నెలలు అంతరిక్షంలో తమకు భగవద్గీత నే మనోధైర్యాన్ని నిలిపిందని ఆమే తెలిపారని,ప్రపంచ ప్రఖ్యాతి గాంచి శాస్త్ర వేత్త ఐన్ స్టీన్ ఈ గ్రంథం ఆదర్శం అని అన్నారని, శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన ఉన్నత వ్యక్తి జీవిత సారం,ఉన్నతమైన జాతీయ జీవన విధానానికి, విశ్వశాంతికి మూలం అని అన్నారు.లోకాసమస్తా సుఖినోభవంతు,సర్వేజనా సుఖినసంతు,మాధవ సేవగా సర్వప్రాణి సేవ,స్వీయ ఆరాధన సర్వ ఆదరణ అనే ఆచరణాత్మకతను తెలియజేసే సనాతన ధర్మానికి మూలమైన పవిత్రమైన గ్రంథం ఈ భగవద్గీత అని వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు.

## మండలంలో బంద్ కు సంపూర్ణం

**సూర్య ఎండపల్లి**



మండలంలో హిందూ ఐక్యవేదిక తలపెట్టిన బంద్ సంపూర్ణంగా జరిగింది పహల్గమ్ లో ఉగ్రవాదులు హిందువుల పైన జరిపిన మారణకాండకు వ్యతిరేకంగా దాడిని నిరసిస్తూ,ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పిస్తూ, హిందు ఐక్యవేదిక పిలుపు మేరకు ఎండపల్లి మండలంలో బంద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొమ్ము రాంబాబు ,బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు హిందూ ఐక్యవేదిక మండల అధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్ ,బిజెవైమ్ మండల అధ్యక్షులు జక్కుల సాగర్ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు దుర్గం రంజిత్, కిసాన్మోర్చ మండల అధ్యక్షులు జిట్టవేని రమేష్ ,మండల ఉపాధ్యక్షులు గోపినవేని గంగాచలం, బిసి మోర్చ మండల ఉపాధ్యక్షులు మెట్టపల్లి సాగర్, మండల కార్యదర్శులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.